
వారణాసి శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి చెప్పిన చెరిత్రలు

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి ?



రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

Writers contact 6301796990 watsap 9908482191

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి ? **25-07-25 -**

వరల్డ్ వార్ **-I** యొక్క కాలము 28 July 1914 –నుండి 11 November 1918 వరకు .

ఓ ఒప్పందం ద్వారా మిత్రులుగా మారే దేశాలను Allies "అల్లైడ్" లేదా Entente అనే రెండు పేర్లతో వ్యవహరిస్తారు .

"అల్లైడ్" అనే పదానికి తెలుగులో "మిత్ర" లేదా "సహాయక" అని అర్థం. "మిత్ర" రాజ్యాలు అంటే "రాజకీయ పరమైన "లేక "సైనికపరమైన" ఒప్పందం వల్ల కలిసి ఉన్న" దేశాలు . "ఎంటెంటే " అనే పదానికి కూడా "మిత్రరాజ్యాలు" అనే అర్థం వుంది . రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలు తమ మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం పరస్పర సహకార ఒప్పందం కుదుర్చు కున్నాయని ఎంటెంటే అనే మాట సూచిస్తుంది. వీరు కూడా ఒక కూటమి గా ఉంటూ ఒకరి కొకరు మద్దతు ఇచ్చిపుచ్చుకుంటూ వుంటారు .

పై రెండు మాటలు ఒకటే గా వున్నాయి అనిపించినా గానీ - రెండు మాటల మధ్య కొంచెము వ్యత్యాసము వుంది. "Allies" "అల్లైడ్" అనే పేరుకింద ఏకమైన దేశాల వారు కొన్ని ప్రత్యేక పరిస్థితుల కు లోబడి నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినపుడు మాత్రమే మిత్రులుగా వుంటారు .వీరు ఒకరి సేనలను ఇంకొకరు రక్షించుకుంటూ వుంటారు . {ఉదాహరణకు అమెరికా రష్యాలు - రెండో ప్రపంచ యుద్ధము జరుగుతున్న పరిస్థితులలో మిత్ర దేశాలు -కానీ ఆ తరువాత కాదు అన్నట్లు .}

entente, "ఏంటేంటే" పేరున ఏకమైన దేశాలవారు - ఏవో ప్రేత్యేక పరిస్థితులవల్ల కాక -తమకు ఆసక్తి లేదా లాభాపేక్ష మీద ఉన్న విషయాల మీద ఎదుటి దేశానికీ కూడా ఆసక్తి లేదా లాభాపేక్ష ఉందని గుర్తించినప్పుడు - వారితో వివాదానికి పోకుండా - వారితో స్నేహంగా ఉంటూ లాభాలను పంచుకుంటారు . లాభం రావటం లేదు అనుకుంటే విడిపోతారు .ఇక్కడ ఏదీ శాశ్వతం కాదు అని అందరికి తెలుసు .

ఇప్పుడు "ది ట్రిపుల్ ఏంటేంటే" మరియూ " ది ట్రిపుల్ అలయన్స్ " అనే రెండు రకాల కూటములు ఏర్పడినాయి . ఈ రెండు కూటములు లో ఒక దానితో ఒకటి డీ కొట్టు కోవటమే వరల్డ్ వార్ ఒకటి అయ్యింది . ది ట్రిపుల్ అలయన్స్ లో జర్మనీ , ఆస్ట్రియా -హంగేరి ,

మరియూ ఇటలీ ,వున్నాయి . "ది ట్రిపుల్ ఏంటేంటే " లో ఫ్రాన్స్ , రష్యా , మరియూ గ్రేట్ బ్రిటన్ . వున్నాయి .వీరితో పాటు ఇంకా వేరే దేశాలు వున్నా గానీ వీరే ఇందులోని హీరోలు .

యూరోపియన్ దేశాలలో తానే గొప్ప అనిపించుకోవాలని జెర్మనీకి ఓ కోరిక ఉండేది . ఇది కాక ఫ్రాన్స్ నుండి జెర్మనికీ నిరంతరమైన యుద్ధ సవాళ్లు- భయాలు ఎదురవుతూ ఉండేవి .ఫ్రాన్స్ ను నిలువరించడం కోసం జెర్మనీ ఆస్ట్రియా -హన్గేరి మరియూ ఇటలీ తో స్నేహం కట్టింది . ఇట్లా "ది ట్రిపుల్ అలయన్స్" ఏర్పడింది

జెర్మనీనా ? మనకు దాని లెక్కేమిటి ? అని ప్రపంచ దేశాలు అనుకోకుండా ఉండాలని - ఆనాడు కొనసాగుతున్నా రాజకీయ పరిస్థితులు అలాగే కొనసాగాలని కోరుకుంటూ జర్మనీ ఛాన్సలర్ అయిన , "ఒట్టో ఒన్ బిస్మార్క్ ", స్నేహాలు కుదుర్చుకోవటం స్నేహాలు వదుల్చుకోవటం అనే పద్ధతికి శ్రీకారం చుట్టాడు . అందుకు ఈ ట్రిపుల్ అలయన్స్ ముఖ్యమని ఆయన నిర్ణయం చేసాడు .

ఫ్రాన్స్ ను నిలవరించటానికి అని కూడా జెర్మనీ ఈ కూటమిని ఏర్పాటు చేసిందని చెప్పుకున్నాము కదా ? ఫ్రాన్స్ 1859 లో ది Franco-Austrian War అనే దానిలో గెలుపొంది - యూరోపియన్ దేశాలలోని ఒక గొప్ప శక్తిగా మారివుంది . 1870-1871 ది Franco -Prussian వార్ అనే మరో యుద్ధము అనేది జరిగింది .Prussia ఫ్రాన్స్ మీద గెలిచింది .

ఇప్పటి జెర్మనీ దేశము 1815 నాటికి "ది జర్మన్ కాన్ఫెడరేషన్ " అనే పేరుతో ఉండేది , ఇందులో జర్మన్ భాష మాట్లాడే 39 చిన్న రాజ్యాలు ఉండేవి . వీటి లో నాయకత్వం అస్తవ్యస్తంగా ఉండేది , ఈ 39 రాజ్యాలలో .ప్రష్యా మరియూ ఆస్ట్రియా రాజ్యాలు చాల పెద్దవి . ప్రష్యా ఫ్యాన్స్ పై యుద్ధము చేసి గెలిచాక - 1871 లో జర్మన్ భాష మాట్లాడే రాజ్యాలన్నీ కలిసి పోయి {ప్రష్యా ను కూడా కలుపుకొని ఆస్ట్రియా మరియూ హంగేరీ లేకుండా } యూనిఫైడ్ జెర్మనీ గా మారింది . ఈ యూనిఫికేషన్ కి రూపకర్త బిస్మార్క్ ఏ .ఈయనే యూనిఫైడ్ జెర్మనీకి మొదటి ఛాన్సలర్ .

తన ఓటమికి ప్రతీ కరంగా ఫ్రాన్స్ ప్రష్యా మీద అనగా జెర్మనీ మీద దాడి చేస్తుందని బిస్మార్క్కు భయం వండేది . అందుకని ఫ్రాన్స్ ను నిలవరించటం కోసం అని ఈయన ఒక కూటమి రూపొందించాడు . ఈ ట్రిపుల్ అలయన్స్ లో జర్మనీ , ఆస్ట్రియా -హన్గేరి , మరియూ ఇటలీ ,వున్నాయి . ఫ్రాన్స్ 1859 లో ది Franco-Austrian War అనే దానిలో గెలుపొందింది అని చెప్పుకున్నాము కదా - అందువల్ల ఆస్ట్రియా రాజ్యము ఫ్రాన్స్ కి వ్యతి రేకి కాబట్టి జెర్మనీతో చేతులు కలిపింది . ఇక హంగేరీ వచ్చి ఆస్ట్రియా రాజ్యపు వారి చేతిలో ఉండేది కానీ సొంత రాజ్యంగా చెలామణి అవుతూ ఉండేది .1918 లో అంటే మొదటి ప్రపంచం యుద్ధము ముగింపులో హంగేరీ ఆస్ట్రియా నుండి స్వతంత్రం పొందింది .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి ? ww1rk2 27-07-25

మొదటి భాగంలో "ది ట్రిపుల్ ఏంటేంటే" మరియూ " ది ట్రిపుల్ అలయన్స్ " అనే రొండు రకాల కూటములు ఏర్పడినాయి అని- ఈ రొండు కూటములు ఒక దానితో ఒకటి డీ కొట్టు కోవటమే వరల్డ్ వార్ వన్ అని చెప్పుకున్నాము .

"ది ట్రిపుల్ అలయన్స్" లో 01 -జర్మనీ , 02 -ఆస్ట్రియా -హన్గేరి , మరియూ 03 -ఇటలీ ,లు వున్నాయి . ఆస్ట్రియా -హన్గేరి అంటే ఆస్ట్రియా వారి ప్రాబల్యము కింద వున్నా హంగేరి దేశము అని . బ్రిటిష్ ఇండియా లాగా అన్న మాట. హంగేరీ ఓ ప్రత్యేక రాజ్యమే కానీ ఇందులో ఎక్కువ గా జెర్మన్లే వుంటారు . ఇలాంటి హంగేరీ ని ఆస్ట్రియా పాలిస్తూ వున్నది . ఇక ఆస్ట్రియా లో కూడా కూడా జర్మన్ మాటాడే ప్రజలు అధికంగా వుంటారు .జెర్మన్లు ఎక్కువగా వుండే ప్రాంతమే - కానీ - ఓ స్వతంత్ర ప్రతి పత్తి కలిగిన దేశము . అందుకని జెర్మనీ ఆస్ట్రియా పై మరియూ ఆస్ట్రియా వారి పాలనలో వున్నా హంగేరీ పై మిత్ర భావము తో ఉండేది . ఆస్ట్రియాకు మరియూ హుంగేరి దేశాలకు తానే రక్షకుడనని జెర్మనీ ఫీల్అయ్యేది .

ఏవో కొన్ని చారిత్రక కారణాల వల్ల ఆస్ట్రియా మరియూ హంగేరీ అనే రొండు రాజ్యాలు అయితే ఏర్పడినాయి కానీ , ఈ రొండు రాజ్యాలకు చక్రవర్తిగా మాత్రం ఆస్ట్రియా చెక్రవర్తే వుంటారు .ఈ రొండు రాజ్యాలకు చెందిన మిలిటరీ మరియూ విదేశీ విధానాల శాఖ అనేవి ఈ ఒకేఒక చెక్రవర్తి చేతుల్లో ఉంటాయి. మిగతా శాఖలన్నీ ఏ దేశానికీ ఆ దేశం యొక్క పాలకుల చేతుల్లో ఉంటాయి . ఇట్లగా - జెర్మనీ తో ఓ స్నేహ ఒప్పందం కుదుర్చుకునేందుకు హంగేరీకి స్వంత అవకాశం వుంది . అలియెన్స్ అంటే మిలటరీ వారు ఒకరి కొకరు సహకరించుకోవటమే అని చెప్పుకున్నాము కదా . హంగేరీ దేశపు సేనలు అంటే ఆస్ట్రియా దేశపు సేనలే కదా ? హంగేరీ సేనలు జర్మనీతో స్నేహానికి దిగితే - ఆస్ట్రియా దేశపు మిలిటరీ కూడా జెర్మనీతో స్నేహానికి దిగినట్లు అవుతుంది కదా ? అందుకని జెర్మనీ ఆస్ట్రియా తో కాకుండా హంగేరీ తో నే స్నేహ ఒప్పందం చేసుకుంది . ఇహ ఆస్ట్రియా కి లేని దురద హంగేరీ కి ఏమి కలిగింది అనే ప్రశ్న వస్తుంది . దీనికి సమాధానం --ఒకటి- ఈ భూప్రపంచకం లో జెర్మన్లే గొప్ప అనే ఫీలింగ్ ఆ నాటి జెర్మనీ తో పాటు ఆ నాటి హంగేరీయా కి కూడా ఉండేది . ఈ ఫీలింగు తో ఈ రొండు దేశాలు జత కట్టాయి . రొండో కారణం - తమ గొప్ప తనపు వ్యాప్తిని అడ్డుకో గల దేశము రష్యా ఏ అవుతుందని ఈ రొండు దేశాలకు ఒకే నమ్మకం ఉండేది . అందు వల్ల కూడా వీరు జత కట్టారు .

రష్యా ను చూసి హంగేరీ మరియూ జెర్మనీ భయపడినట్లుగా - ఆస్ట్రియా భయ పడేది కాదు. అందువల్ల ఆస్ట్రియా ఈ ఒప్పందం లో చేరలేదు .

ఇటలీ ఈట్రిపుల్ అల్లాయేన్స్ అనే కూటమిలో ఎందుకు చేరింది అంటే - వీరికి ఫ్రెంచ్ వారినుండి చాలా భయాలు ఎదురవుతూ ఉండేవి . ఫ్రెంచ్ వారిని నిలువరించటానికి అని వీరు కూటమిలో చేరారు .

.

పైన చెప్పిన "ది ట్రిపుల్ అలియెన్స్" దేశాల కూటమి May 1882 లో ఏర్పడగా ,, దీన్ని ఎదుర్కోవటానికి "ది ట్రిపుల్ ఏంటేంటే " అనే కూటమి 1907 నాటికి ఏర్పడింది. ఇందులో 01 - ఫ్రాన్స్ , 02 .రష్యా , మరియూ 03 - గ్రేట్ బ్రిటన్ లు వున్నాయి . ఈ కూటమి "ది ట్రిపుల్ అలియెన్స్"ఏర్పడిన పాతిక సంవత్సరాలకు "ది ట్రిపుల్ ఏంటేంటే " అనే కూటమి ఏర్పడింది. దీని ఏర్పాటుకు ప్రత్యేకించి ఎవరూ పూనుకోలేదు . అయితే ఈ కూటమి ఎలా ఏర్పడిందో చూద్దాము .
అప్పట్లో ఫ్రాన్సు - రష్యా- గ్రేట్ బ్రిటన్ మధ్య అనేక అవగాహనా ఒప్పందాలు జరుగుతూ ఉండేవి. చివరికి ఈ మూడు దేశాలు కలిపి ఒక కూటమి గా భావించ బడ్డాయి . 1894 ఫ్రాన్స్ మరియూ రష్యా చేసుకున్న ఓ మైత్రీ ఒప్పందం ఇందులో మొదటిది . ఇటు తరువాత 1904 ఫ్రాన్స్ మరియూ బ్రిటన్ మధ్య ఓ మైత్రీ ఒప్పందం జరిగింది . మిత్రుడి మిత్రుడు మనకూ మిత్రుడే అనే కోణంలో - రష్యా వారు బ్రిటన్ వారికీ మిత్రులైనారు .ఇట్లా "ది ట్రిపుల్ ఏంటేంటే" అనేది 1907 నాటికి రూపుదిద్దుకుంది . .
ఫ్రాన్స్ రష్యాల మధ్య ఒక ఒప్పందం ఎందుకు అవసరమైంది అనేది కూడా చూద్దాము . అప్పటికి జర్మనీకి గొప్ప సైన్యము వుంది. రష్యాకు కూడా గొప్ప సైన్యము వుంది . కానీ రష్యా మరియూ జపాన్ ల మధ్య జరిగిన ఒక యుద్ధములో రష్యా వెనక్కి తగ్గాల్సి వచ్చింది . దీనితో రష్యా కన్నా జెర్మనీ సేనలే గొప్పవన్న అభిప్రాయం ప్రపంచ దేశాలలో ప్రబలింది . తన ఈ గొప్పను చాటుకోవడానికి అని జెర్మనీ రష్యా మీద ఏదన్నా దాడి చేస్తుందేమో అని రష్యాకు అను మానంగా ఉండేది . యూరోపు దేశాలన్నింటినీ తన ఆధీనంలోకి తీసుకోవాలనే కోర్కె తో జెర్మనీ వ్యవహరిస్తూ ఉండటంతో -జర్మనీ అనుసరిస్తూ వున్నా విదేశీ విధానాలు - మిలిటరీ విధానాలు రష్యాకు ఇష్టంగా ఉండేవి కావు . ఇట్లా జెర్మనీ రష్యావారి శత్రు వర్గంలో చేరింది .

జెర్మనీ దేశానికి పశ్చిమ దిక్కున ఫ్రాన్స్ తోనూ - తూర్పు దిక్కున పరోక్షంగా రష్యా తోనూ సరిహద్దులు వున్నాయి . జెర్మనీ తనకు వున్నా మిలటరీ సత్తాతో - భూభాగ రీత్యా అగ్రరాజ్యంగా ఎదిగి పోవాలన్నా కాంక్షతో - ఇటు ఫ్రాన్స్ మీదా అటు తమ మీదా ఏకకాలం లో యుద్ధానికి దిగవచ్చని రష్యాకు నమ్మకం ఉండేది . అందువలన రష్యా వారు ఫ్రాన్స్ తో మిత్రత్వం కలుపుకొని జెర్మనీని అదుపులో పెట్టాలని నిర్ణయించుకున్నారు . ఇదే ఉద్దేశ్యం తో ఫ్రాన్స్ కూడా రష్యాతో మైత్రీ ఒప్పందాలు చేసుకుంది .

ఫ్రాన్స్ కు జెర్మనీతో నేరుగా సరిహద్దు రేఖ వున్నది . { ఇక్కడ ఒక వివరణ -"France" అనేది దేశపు పేరు గా వాడుతారు . "French" అనే మాటను ఫ్రాన్స్ లో వుండే జనాన్ని ఉద్దేశించి - వారు మాట్లాడే భాషను ఉద్దేశించి వాడుతారు } ఫ్రాన్స్ లేదా ఫ్రెంచ్ వారు జర్మనీతో తమకు గల బోర్డర్ ను Maginot లైన్ అని జెర్మనీ వారు ఫ్రెంచ్ వారితో తమకు గల బోర్డర్ ను the Siegfried లైన్ అని పిలుస్తారు . అంటే ఇరుదేశాల మధ్యా బోర్డర్ విషయమై ఏదో తగాదా వున్నట్లే కదా ? ఈ తగాదా తీర్చుకోవటానికి అని జెర్మనీ తమ మీద దాడి చేస్తుందని ఫ్రెంచ్ వారి అనుమానం .

ఇక రష్యాకు నేరుగా జెర్మనీతో సరిహద్దు రేఖ ఏదీ లేదు . రష్యాకి పోలాండ్ దేశంతో నేరుగా సరిహద్దు వున్నది . పోలాండ్ కు జర్మనీతో నేరుగా సరిహద్దు వున్నది . ఈ జర్మనీ కి -పోలాండ్ కి వున్నా బోర్డర్ ను the Oder-Neisse లైన్ అంటారు .Oder-Neisse అనే రెండు నదులు ఈ బోర్డర్లను ఏర్పరుస్తాయి . ఇహ రష్యాకు పోలాండ్ కు వున్న సరిహద్దును " the Curzon లైన్" అంటారు . ఇది ఏ నది మూలకంగానూ ఏర్పడిన సరిహద్దు కాదు . అందుకని ఈ సరిహద్దు రేఖ ఎప్పుడూ స్థిరంగా ఉండదు . ఈ పోలాండ్ సరిహద్దు మీదుగా జెర్మనీ తమ మీదకు దూసుకు రావచ్చునని రష్యా భయము . అందు వలన జెర్మనీని ఎదుర్కొంటాం కోసం అని ఫ్రాన్స్ రష్యాల మధ్య ఒక మైత్రీ ఒప్పందం జరిగింది .

పై కారణాలే కాక రష్యా తనను తాను - "స్లావిక్ " అనే జాతి ప్రజలను రక్షించటం తన బాధ్యత అని భవిస్తూ ఉండేది . సెర్బియా అనే దేశంలో "స్లావిక్ " అనే జాతి ప్రజలు వుంటారు . ఆస్ట్రియా -హంగేరియ రాజ్యము సెర్బియా పై దాడి చేసింది. దాడి చేసినపుడు ఈ స్లావిక్ ప్రజలు ఇబ్బందులు పడ్డారు . వీరు పడ్డ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని -- రష్యా కనుక ఆస్ట్రియా హంగేరియ మీద ఏదన్న దాడి చేస్తే జెర్మనీ అడ్డం పడుతుందనే ఆలోచనతో రష్యా జెర్మనీ పై శత్రుత్వము పెంచుకుంది .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

మనసులో ముచ్చట - నేను ఇదే విష్యం మీద రాసిన పార్ట్ ఒకటి పోస్టును ఇంతకు ముందు నేను రాసిన పోస్టులను చదివిన వారికంటే **10400 %** మంది అదనంగా చదివారని - పేస్ బుక్ వారు నాకు ఒక మెసేజ్ ఇచ్చారు . .ఇప్పుడు కూడా నాలెడ్జి సీకర్స్ కి తక్కువ పడలేదులే అని మనసులో ముచ్చట పడ్డాను . దాంతో ఉత్సాహం వచ్చి ఇది దంచి పారేసాను

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి ? ww1rk3 28-07-25

పెద్ద ఆవిరి యంత్రానికి కూడా చిన్న అగ్ని కణం అవసరం . ఇలాంటి నిప్పుకణము గురించి చెప్పుకొందాము .

రష్యా దేశము తనకు తాను సాల్విక్ అనే ప్రజల పాలిట రక్షకుడిగా భావించుకుంటూ ఉంటుందని రొండో భాగం లో చెప్పాను .

Slavic లేదాSlavs అనే జాతి ప్రజలు మూడు విభాగాలు . The East Slavs, అనే వారు బెలారస్ , రష్యా , యుక్రెయిన్ లో నివసిస్తూ వుంటారు . West Slavs, అనే వారు చెక్ రిపబ్లిక్ , పోలాండ్ , స్లోవేకియా దేశాలలో నివసిస్తూ వుంటారు . South Slavs, అనే వారు బోస్నియా & హెర్జ్గోవినా , బల్గేరియా , క్రోటియా , మేసిడోనియా , మోంటెనెగ్రో , సెర్బియా , and స్లోవేనియా దేశాల్లో నివసిస్తూ వుంటారు . Slavic లేదాSlavs అనే జాతి ప్రజలు ఎక్కడవున్నా - వారిని రక్షింపవలసిన పెద్ద భాద్యత గల పెద్దన్నను తానేనని రష్యా అనుకునేది .

స్లావిక్ జాతి ప్రజలు గట్టి కుటుంబ సంభందాలకోసం. వంశ మరియు మత సంప్రదాయాలను నిలబెట్టటాని తపన పడతారు . వాటి కోసం ప్రాణాలు కూడా ఇస్తారు . కొత్తవారిని నమ్మరు.

స్లావిక్ ప్రజలకు పల్చని పసుపు రంగు { లేత బంగారు రంగు } జుట్టు గోధుమ రంగు , అరుదుగా ఎర్రని రాగిరంగు జుట్టు ఉంటుంది . వీరి కళ్ళు బ్లూ , గ్రీన్ ,గ్రె,మరియూ బ్రౌన్ . రంగుల్లో ఉంటాయి . వీరి భాష సాల్విక్ . భాష , కళ్ళు మరియూ జుట్టు యొక్క లక్షణాల ఆధారంగా సాల్విక్ ప్రజలు తమను తాము భిన్నంగా భావించుకుంటారు . ఇదేవిధంగా జనంలో వున్న తమ తోటి వారిని గుర్తిస్తారు .

జర్మనీ ప్రజలకు ఈ స్లావిక్ ప్రజల పట్ల ఎన్నో భయాలు వ్యతిరేకతలు ఉంటాయి . ఎంత భయము /వ్యతి రేకత అంటే - ఈ భయానికి Slavophobia. అనే పేరు కూడా పెట్టబడింది . జర్మనీలో నాజీ అనుకూల వాతావరణం ఏర్పడినాక ఈ స్లావోఫోబియా హద్దులు మీరి పోయింది .

పైన చెప్పిన మూడో విభాగంలో వున్న బోస్నియా & Herzegovina అనే దేశము ను ఆస్ట్రియా వారి చేతుల్లో వున్న - హంగేరీయా దేశము పాలిస్తూ ఉండేది . ఆస్ట్రియా - హంగేరీయా అనే ఈ రొండు దేశాలు జెర్మనీ వంటి దేశాలే . ఇక్కడ కూడా జర్మన్ ప్రజలు అధికంగా వుంటారు . వీరికి కూడా స్లావోఫోబియా ఉండేది .అందుకని ఇక్కడ వుండే జెర్మనీ ప్రజలపై జెర్మనీ దేశానికీ మిత్ర భావము ఉండేది . వారికి ఏదన్నా జరిగితే - వారిని రక్షింపవలసిన రక్షకుడిని తానే అని కూడా ఫీల్అయ్యేది
Bosnia and Herzegovina ను ఆస్ట్రియా -హన్గేరియన్ పాలనా నుండి విముక్తి చేసి దానిని తీసుకు వెళ్లి Yugoslavia దేశములోని ఒక భాగంగా మార్చాలని ఒక స్వతంత్ర ఉద్యమం నడుస్తూ ఉండేది . ఈ ఉద్యమం నడుస్తూ వున్న రోజులలో - ఆస్ట్రియా మరియూ హుంగేరి రాజ్యానికి ఇకముందు ముందు చక్రవర్తి కాబోయే యువరాజు ఐన Archduke Franz Ferdinand వచ్చారు . ఏవో కొన్ని చారిత్రక కారణాల వల్ల ఆస్ట్రియా మరియూ హంగేరీ

అనే రెండు రాజ్యాలు అయితే ఏర్పడినాయి కానీ , ఈ రెండు రాజ్యాలకు చక్రవర్తిగా మాత్రం ఆస్ట్రియా చెక్రవర్తే వుంటారు .ఈ రెండు రాజ్యాలకు చెందిన మిలిటరీ మరియూ విదేశీ విధానాల శాఖ అనేవి ఈ ఒకే ఒక చెక్రవర్తి చేతుల్లో ఉంటాయి. ఈ యువరాజావారిని - ఉద్యమ కారులు హత్య చేశారు .హత్య చేసిన వాని పేరు , Gavrilo Princip .సెర్బియా జాతీయుడు ,సెర్బియా అనే జాతి సౌత్ స్లావిక్ పీపుల్ , అనే విభాగం లోని ఒక ఉపజాతి .

మొత్తము మీద రష్యా అభిమానించే జాతి ప్రజలలోని ఒక మనిషి --జెర్మనీ దేశానికీ కి తమ్ముడు లాగా అనుకోవాల్సి న హంగేరీ ప్లస్ ఆస్ట్రియా దేశాల చెక్రవర్తిని హత్య చేసాడు .ఉన్నట్లు ఉండి జర్మన్లకు వున్న స్లావోఫోబియా నిజ రూపం దాల్చింది . ఈ హత్య చేసిన వాడి వెనుక వున్నది రష్యా నే అనుకుంటూ - ఆస్ట్రియా మరియూ హంగేరియ రష్యా పై శత్రుత్వము రగిలించుకున్నాయి . ఇహ - ఆస్ట్రియా హంగెరియ -కు తానే పెద్దన్న ను అనుకునే జర్మనీ కూడా రష్యా పై ద్వేషం పెంచుకుంది . ఈ ద్వేషం తో జెర్మనీ తమపైన దాడి చేస్తుందేమోనని రష్యాకు అనుమానంగా ఉండేది . ఈ హత్యోదంతం గురించి కూడా చెప్పుకుందాము
రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి
.
మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి -04 ww1rk4 29-07-25

ది కిల్లింగ్ అఫ్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్

ఆస్ట్రియా మరియూ హంగేరి దేశాలకు కాబోయే చక్రవర్తి ఐన ఫ్రాంజ్ ఫెర్డినాండ్ తన భార్య ఐన సోఫీ తో కలిసి BOSNIA-హెర్జోవినా లోని సారాజెవో SARAJEVO పట్టణానికి వచ్చాడు . Sarajevo పట్టణం లో ఆస్ట్రో -హన్గేరియన్ ఆర్మీ యొక్క మిలిటరీ వున్నది . దాని కవాతు చూడటానికి అని June 1914 లో వచ్చాడు .ఆస్ట్రో -హన్గేరియన్ మిలిటరీ అంటే ఏమిటో దాని శక్తి ఎలాంటిదో సారాజెవో ప్రజలకు చూపించి, వారి మీద తన అధికారం ఎంత గట్టిదో నిరూపణ చేయటానికి అని వచ్చాడు .
ఇహ ఈయన భార్య ఐన సోఫీ ఈయన వెంట ఎందుకు వచ్చింది ? ఈమె ఒక రాణీ హోదాలో సాధారణ ప్రజలకు దర్శనం ఇవ్వటానికి వీలు లేదు . అది ఆమె హోదాకు తక్కువ . తక్కువైనా పర్లేదు అని ఈమె అనుకున్నా గానీ అందుకు కూడా అత్తా మామల పెర్మిషన్స్ ఉండి తీరాలి. ఈమె భర్త ఆస్ట్రో- హంగేరీయాకు కాబాయే చెక్రవర్తి గా మాత్రమే కాక ఆస్ట్రో - హుంజీరియా సేనలకు ఇన్స్పెక్టర్ జనరల్ గా కూడా వున్నాడు . ఈ హోదాలో పర్యటన చేసే తన భర్త వెంట - అతని భార్య హోదాలో ఈమె ఎక్కడికైనా వెళ్ళ వచ్చు.. దీనికి అత్తమామల పర్మిషన్ అక్కర్లేదు అనే రూల్ ఉంది . అందుకని ఈమె బయలు దేరింది .ఇంకో విషయం ఏమిటంటే - ఈమె భర్త తో బయలు దేరిన రోజున వారి వివాహ పు మూడో వార్షికోత్సవ దినం . ఆ దినోత్సవానికి గిఫ్టుగా- "నీ చేతులో వున్న సేనలను చూపి మురిసే అవకాశం నాకు కలిగించు

" అంటూ ఈమె భర్తను వరం అడిగింది . "సరే మురుద్దువుగాని పద" అన్నట్లు అయన ఓకే చెప్పాడు .

Franz Ferdinand, మిలిటరీ ఇన్స్పెక్టర్ జనరల్ హోదాలో June 1914, న Sarajevo వస్తాడని న్యూస్ పేపర్లలో పడింది .ఈ వార్తను ది బ్లాక్ హాండ్స్ అనే ఉగ్రవాద సంస్థ వారు బాగా పట్టించుకున్నారు .the Black Hand అనే సంఘం , ఆస్ట్రో - హుంగేరియన్ రాజ్యాన్ని అల్లకల్లోల పరిచి, హంగేరీలో ఒక భాగంగా ఉంటూ వున్న సౌత్ స్లావ్ లు అనే ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాన్ని తీసుకు వెళ్లి యుగోస్లవియా దేశంలో కలపాలనే లక్ష్యం తో పని చేసే సంఘం .
the Black హ్యాండ్ వారి తుది లక్ష్యము ఏమిటంటే ఆస్ట్రో -హుస్గేరియన్ ఎంపైర్ కింద ఉన్న Bosnia and Herzegovina. ను తీసుకువెళ్లి - సౌత్ సాల్విక్ ప్రజలు ఎక్కువగా వున్న దేశాలు ఐన బల్గేరియా , Croatia , మేసిడోనియా , మోంటెనెగ్రో , సెర్బియా , మరియూ స్లోవేనియా తో కలిపి - ఆ కలగలుపును ఓ పెద్ద దేశం గా రూపొందించాలని.

ఈ గ్రూప్ కి చీఫ్ అఫ్ ది మిలిటరీ ఇంటలిజెన్స్ గా పనిచేసే డిమిత్రి జేవిక్ {Dragutin Dimitrijević } మరియూ మరి ఇద్దరు మిలిటరీ అధికారులు సమాచారాన్ని సహాయాన్ని సహకారాన్ని అందిస్తూ వుండే వారు - కారణం వీరు కూడా స్లావిక్ జాతికి చెంది ఉండటమే .వీరు తమకు తెలిసిన సమాచారాన్ని
కాబోయే హంతకుడైన ప్రిన్సిప్ ,{ Princip } తో నూ - ఇతడి సహచరుడైన నెడఃజేల్కో కాబ్రినోవిక్ , తోనూ మరి నలుగురితోనూ పంచుకుంటూ ఉండేవారు . అంటే మొత్తము ఒక ఆరు మంది ఒక ఈ హత్య చేయటానికి అని గుర్తించబడ్డారు

Archduke Franz ఫెర్డినాండ్ ని హత్య చేసిన వాని పేరు Gavrilo Princip, Gavrilo ప్రిన్సిప్ .
.

. బ్లాక్ హాండ్స్ అనే సంస్థ వారు రాజు గారి హత్యకు పధకం రూపొందించారు . 1914 జూన్ 28 న మిలిటరీ కవాతు జరగాలని నిర్ధారణ అయ్యింది .ఈ కవాతు జరిగే దారిలో ఈ ఆరుగురు సభ్యులూ నిలబడ్డారు .నెడఃజేల్కో కాబ్రినోవిక్ రాజు వెడుతూ వున్న కారు మీద బాంబు విసిరాడు . ఆ బాంబు ఆ కారుకి తగిలి తుళ్ళి పడి ఆ కారు వెనక వస్తున్నా కారుకిందకు దూరి అక్కడ పేలింది . కొందరు మిలిటరీ ఆఫీసర్స్ గాయపడ్డారు . సరే జరిగిందేదో జరిగింది - ఇహ ఇంటి కి పోదాము అనికోకుండా ఫ్రాంజ్ ఫెర్డినాండ్ మరియూ సోఫీ లు వెనక్కి మళ్ళి , గాయపడిన మిలిటరీ ఆఫీసర్స్ ని చేర్చిన హాస్పిటల్ దారి పట్టారు . వారి మృత్యువు వారిచే అట్లాచేయించింది అనుకోవాలి కానీ - వేరే కారణం లేదు రాజు గారు అనుకోకుండా తీసుకున్న ఈ మలుపును అవకాశముగా తీసుకున్న ప్రిన్సిప్ వీరి ఇద్దరినీ కాల్చి చంపాడు . నిజానికి

బాంబు ఎవడు వేశాడో వాడే రాజుగారిని చంపటానికి నియమింప బడిన వాడు - మిగతా వారు అతని సహాయకులు అవుతారు గదా ? కానీ అందివచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రిన్సిప్ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హంతకుడి గా మారాడు .
రాజు గార్ని రాణి గార్ని చంపి వేస్తే మా స్లావ్ జాతి కథ సుఖాన్తమవుతుంది అని ఆలోచించిన బ్లాక్ హ్యాండ్ వారికి - తాము చేసిన హత్య ప్రపంచ యుద్ధము ఒకటికి శంకుస్థాపన వంటిది అవుతుందని తెలియదు .

ఈ హత్యను గురించి "The Day That Shook the World" అనే సినిమా
ఇలాంటివే ఇంకా ఎన్నో సినిమాలు -టీవీ సీరియల్స్ వచ్చాయి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి **-05**
" విధి ఆడిందిరా మామా వింత నాటకంబు "   03-08-25

" ఆస్ట్రియా కి హంగేరీకీ కాబోయే చక్ర వర్తి ఐన Franz ఫెర్డినాండ్ ను - బ్లాక్ హాండ్స్ అనే సంస్థకు చెందిన -Gavrilo ప్రిన్సిప్ అనే వాడు , హత్య చేశాడని అదే మొదటి ప్రపంచ యుద్ధానికిహేతువు అని ఇంతకు ముందు చెప్పుకున్నాము . ప్రపంచ యుద్ధము నకు మీరే కారణము అని ప్రపంచం అంతా వేలెత్తి చూపిన తరువాత ఆస్ట్రియా వారి రాచరికపు వ్యవస్థ - హంగేరీ లో బ్లాక్ హాండ్స్ అనే సంస్థ అనేవి రొండు కూడా అంతర్ధానము అయి పోయాయి .

ఈ హత్యోదంతాన్ని అనేక సినిమాలలో చూపారు . విడవమంటే పాముకు కోపం , కరవమంటే కప్పకు కోపం అన్నట్లు - ఈ హత్యోదంతంలో చక్రవర్తి ని విలనుగాను ప్రిన్సిప్ ని హీరో గానూ చూపిస్తే - ఆస్ట్రియా రాజరిక వ్యవస్థను అభిమానించే వారికి కోపం వస్తుంది . "బ్లాక్ హ్యాండ్ సంస్థ ను విలను గాను - విలను విలను చేతిలో చక్రవర్తి చని పోయాడు అని చూపిస్తే బ్లాక్ హాండ్స్ సంస్థ వారికీ కీ కోపం వస్తుంది . అందువల్ల సినిమాల వాళ్ళు తమ తెలివిని వాడి - ఎవరికీ కోపం రాకుండా " విధి ఆడిందిరా మామా వింత నాటకము " అన్నట్లు సినిమాలు నిర్మించారు . సినిమాలు కల్పించిన సంఘటనలు కొన్ని ... కానీ నిప్పులేనిదే పొగ రాదు అన్నదికూడా పరమ నిజం అని గుర్తుంచుకోవాలి .
మొదటిది -- హంతకుడు ఐన ప్రిన్సిప్ బ్లాక్ హాండ్స్ సంస్థకు ఒక మైనస్ పాయింట్ - లాగా చూడబడిన సభ్యుడు. ఇతడ్ని వదిలించుకోవాలని అలోచించి మరీ - బాంబును చెక్రవర్తి మీద వేయవలిసిన వాడైన "నేడెల్జ్కో కాబ్రినోవిక్" కు ఇతన్ని అసిస్టెంట్ గా చేశారు .ఇట్లా అయితే మధ్యలో ఎప్పుడో ఒకప్పుడు వీడు అరెస్ట్ కాక పోడు. మనదరిద్రం ఓడలకపోదు " అనుకుంటున్నట్లు . ఇహ ప్రిన్సిప్ -- "నేడెల్జ్కో కాబ్రినోవిక్" ను కలుసుకోవటానికి వస్తూ

వున్నాడు . ఒక పోలీసు డిటెక్టివ్ ప్రిన్సిప్ ను ఆపాడు. అతను ఎవరిని కలవబోతున్నది ? అన్నంత వరకూ తెలుసుకున్నాడు .నేడెల్జ్కో కాబ్రినోవిక్ ఎటువంటి మనిషో ఆ డిటెక్టీవ్ కి తెలుసు . కానీ నేడెల్జ్కో కాబ్రినోవిక్ తండ్రీ ఈ డిటెక్టివ్ తండ్రీ ఇద్దరూ వ్యాపార ప్రత్యర్థులు లేదా వ్యాపారపరంగా శత్రువులు ."మనము ఇప్పుడు ఈ ప్రిన్సిప్ ను కనుక వదిలి వేస్తె వీడు పోయి వాడిని కలుస్తాడు . అప్పుడు మనము వెళ్లి వాడినీ వీడిని కలిపి జాయింట్ గా జైలులో వేసేయొచ్చు . మానాన్న శత్రువుల మీద నేను ప్రతీకారం తీర్చుకుని ఆయనను సంతోష పెట్టాలి " అనుకున్న ఆ డిటెక్టివ్ ప్రిన్సిప్ ను అరెస్ట్ చేయకుండా వదిలి వేసాడు . ఇందులో నిజం ఏమిటో ఎవరికీ తెలీదు - ఇదే మొదటి ప్రపంచ యుద్ధాన్ని రప్పించటం కోసం విధి ఆడిన వింత నాటకం అన్నట్లు సినిమాలలో చూపుతారు . .

రొండు- హంగేరీ పోలీసు డిటెక్టివులు తమ పని పెరిగి పోవచ్చుఅన్న భయంతో - "చక్ర వర్తి గారు పర్యటనకు వస్తే ఆయనకు ఎవరినుండీ ఎటువంటి ప్రమాదమూ ఉండదని తమను తాము నమ్మించుకుంటూ "ఇక్కడంతా క్షేమం" - అన్నట్లు నివేదికలు ఇచ్చేవారు . ఒకవేళ చక్రవర్తి గార్కి ప్రమాదం వుంది అని నివేదిక ఇస్తే - పై వాడు ఇంకా ఆ పైవాడు ఏమి దొబ్బులు పెడతాడో అని ప్రతి ఒక్కరూ భయపడ్డారు . ఇది కొంత నే నిజం . కానీ సినిమా వారు దీని ఎక్కువ చేసి చూపించి -ఇదే మొదటి ప్రపంచ యుద్ధాన్ని రప్పించటం కోసం ఇది విధి ఆడిన వింత నాటకం అన్నట్లు చూపుతారు .

మూడో కారణం - గావ్రిలో ప్రిన్సిప్ 19 ఏండ్ల స్కూల్ విద్యార్థి . తిండి కి గతి లేక లేక కృశించి పోయిన పేదవిద్యార్థుల కోసం అని నడిచే ఒక బడి ఉంటే, అందులో చదువుతున్నాడు . ఇతడి వాళ్ళ ప్రమాదం కలుగును అనే సమాచారం Franz ఫెర్డినాండ్ కి నివేదించబడినపుడు - అయన " ఆ శుష్కించి పోయిన పిల్ల పీనుగలను మనము లెక్క చేసేదేమిటి? అని అన్నాడు . అందువల్ల తిండికి గతిలేని కృశించి పోయిన ఈ స్కూల్ పిల్లలు ఏమి చేయగలరు లే అనుకుంటూ - అధికారులు ఎవరూ కూడా ఈ ప్రిన్సిప్ చేసే పనుల మీద - అతని తిరుగుళ్లు మీదా ధ్రుష్టి పెట్టలేదు - ఇది కూడా మొదటి ప్రపంచ యుద్దానికి దారితీసింది .ఇందులో కొంత - ప్రిన్సిప్ బక్క చిక్కిన స్కూల్ విద్యార్థి అన్నంత వరకూ పూర్తి నిజం వుంది . మిగతాది సినిమా వారి కల్పన .

నాలుగో కారణం - "బ్రేఇట్నేర్" అనే చిన్న అధికారి హత్యా ప్రయత్నం ప్లాన్ ను పసి కట్టి తన పెద్ద అధికారికి నివేదించాడు .అప్పుడు ఆ పెద్ద అధికారి " నోర్మూయి . ఏమి సాధిద్దాము అనుకుంటున్నావు నువ్వు ?" అని చిన్న అధికారి మీద నోరు పారేసుకున్నాడు . దాంతో ఇతడు నోరు మూసుకున్నాడు ." చిన్న అధికారుల చేత నోరు మూయించటమే లక్ష్యంగా పనిచేసే పెద్ద అధికారి వంటి వారి వల్లనే మొదటి ప్రపంచ యుద్ధము వచ్చింది - అని సినిమా వారు చూపిం దాంట్లోనిజం వుంది . సినిమా వారి కల్పన మరింత వుంది .

ఐదు - పైన చెప్పిన చిన్న అధికారి- మరింత లోతుగా విషయము తెలుసుకుందామని - తన బంధువు లలో వున్నా స్కూల్ ఈడు పిల్లగాడిని ఒకడిని - ప్రిన్సిప్ మరియూ అతని స్కూల్ పిల్లలతో స్నేహం కలుపుకో మని ఆ స్కూల్ లో చేర్పించాడు .కానీ మంచి ఆరోగ్యం తో దిట్టం గా కనపడే ఇతనిని చూసి ఇతనితో స్నేహం కలుపుకోవటానికి - ప్రిన్సిప్ మరియూ

అతని మిత్ర బృందం జంకింది . అంటే బక్క పీచులు - బలవంతులతో స్నేహం చేయటానికి జంకటం కూడా మొదటి ప్రపంచ యుద్ధానికి ఓ కారణమైంది . ఇందులో అంతా నిజమే   నిజం వుంది. సినిమా వారి కల్పన కొద్దిసే వుంది   .
ఆరు.. ఈ చిన్న అధికారి తన స్వశక్తితో - తనకు వంతుకు తానుగా హత్య ఆపాలని ఎన్నో ఆలోచనలు వేసాడు. ఎన్నో రకాలుగా సిద్ద పడ్డాడు . కానీ చెక్రవర్తి గారు "నా కారుని వెనక్కి మళ్లించి - హాస్పిటల్కు తీసుకుపో " అని అడిగినపుడు ఆ కారు వెనక్కు తిరుగుతూ - ఓ క్షణం అట్లాగే ఆగింది . అక్కడనే హంతకుడు ప్రిన్సిప్ నిలబడి చోద్యం చూస్తూ వున్నాడు . అతడు చోద్యం చూడటానికే అక్కడ వున్నాడు కానీ హత్య చేయటానికి కాదు . కానీ క్షణం లో తేరుకొని మెరుపు వేగంతో చెక్రవర్తిని అతని భార్యని కాల్చి చంపి వేసాడు .
"కారు వెనక్కి మలుపు తిప్పు అని అడగటం " దాని వల్ల హత్య సాధ్యము అవటం విధి ఆడిన ఓ వింత నాటకం అని అందు వల్ల నే ప్రపంచ యుద్ధము వచ్చింది అని అందరూ నమ్ముతారు . మెరుపు వేగం అనేది ఎందుకూ పనికి రాదు. అదే యుద్ధానికి కారణమైంది. మెరుపువేగంతో నిర్ణయాలు చేయకుండా - దేనికైనా అలోచించి ఆలోచించాలి - లేక పోతే ప్రపంచ యుద్ధాలు వస్తవి అనే అభిప్రాయం సినిమాలు చెప్పాయి ."కారు వెనక్కి మళ్ళించు" అని చక్రవర్తి అడగటం - విధి రాసిన రాసిన వింత డైలాగ్ అని , చక్రవర్తి దానిని పలకటమే విధి ఆడించిన వింత నాటకము అని ప్రతి ఒక్కరూ అంటారు

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి



వారణాసి ఉమా- the narrators wife -went to heavens on 11-9-24
The return journey un known

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి ? **-06** 10-08-25 - **"జులై క్రైసిస్"**

ఆస్ట్రియా- హంగేరీ కి కాబోయే చక్రవర్తి ఐన "Archduke "ఫ్రాంజ్ ఫెర్డినాండ్" ను ,ప్రిన్సిప్, అనే అతడు హత్యచేశాడని అదే మొదటి ప్రపంచ యుద్ధము ఆరంభం కావటానికి గల కారణము అని ఇంతమునుపు చెప్పుకున్నాము . ఈ హత్య ఆస్ట్రియా రాజ వంశపు వారికి ఒక షాక్ లా తగిలింది . మంచి నీళ్లకు కూడా ఒక కెమిస్ట్రీ ఉంటుంది .దానిని చెడగొట్టటానికి సృష్టిమొదటి నుండి ఇప్పటి వరకూ ఎవరూ ప్రయత్నించలేదు . ఇప్పుడు ప్రయత్నించారు అని రాజవంశము వారు అన్నారు . వీరి మాటలకు ఎంతో విస్తృత అర్ధము తో పాటు "తిరగపడండి " అన్న ఓ పిలుపు కూడా వుంది . ఎట్లాగంటే -- ఆస్ట్రియా లో ముఖ్య పట్టణము వియన్నా .

ఈ పట్టణము స్లోవేకియా మరియూ హన్గేరి దేశాలకు దెగ్గరలో ఉంటుంది . డానుబే అనే నది ఈ వియన్నా కు త్రాగు నీరును ఇస్తుంది . డానుబే నది జర్మనీ , ఆస్ట్రియా , స్లోవేకియా , హన్గేరి , Croatia , సెర్బియా , బల్గేరియా , రోమానియా , మోల్డోవా , మరియూ యుక్రెయిన్ వంటి దేశాలను సందర్శిస్తూ పోతూ ఉంటుంది .ఈ నది నీరు చెడగొట్టబడింది అంటే ఈ నది నీరు తాగుతున్న వారందరి మనసులూ- ఆలోచనలు ఈ హత్యతో చెడగొట్టబడినాయని- ఈ దేశాల వారందరూ సెర్బియా మీద తిరగబడాలని రాజవంశము వారు - ఓ మర్యాద పూర్వకమైన పిలుపు ఇచ్చారన్న మాట .

పైన చెప్పబడిన గొప్ప ఫీలింగ్ బయటపడినాక ఇక అంతా మామూలుగా ఉంటుందా ? ఎన్నో ఆలోచనలు పురుడు పోసుకున్నాయి .ప్రపంచ పు దరిద్రానికి వున్నది , అన్నట్లు ఆస్ట్రో -హన్గేరియన్ ఇంపీరియల్ గవర్నమెంట్ లో "హాక్స్ " అనే ఒక గ్రూప్ ఉండేది . అంతర్జాతీయ వేదిక మీద ఆస్ట్రియాకి గొప్ప కీర్తి లభించాలంటే - ఆస్ట్రియా దేశము నిర్విరామంగా రాజ్య విస్తరణ చేస్తూ ఉండాలని - దీనికి అడ్డొచ్చిన వారిని మిలిటరీ తో తొక్కించాలని- వీరు వాదించే వారు. ఇందుకోసం ఎన్ని యుద్ధాలు అయినా సరే చేయాల్సిందేనని -ఎంతమంది ఐన సరే చావాల్సిందేనని ఈ హాక్స్ అనే వారు. అందుకు తగ్గట్లు నిర్ణయాలు చేస్తూ ఉండేవారు . వీరు గొప్ప రాజభక్తిని కూడా ప్రదర్శిస్తూ ఉన్నందున - వీరిని కాదనటానికి ఆస్ట్రియా రాజుకు కూడా దమ్ములుండేవి కావు .

June 28, 1914 న హత్య జరిగింది . ఇప్పుడు ఏమి చేయాలి ? ఎవరిని తప్పు పట్టాలి ? ఎవరిని తన్నాలి ? ఎవరిమీద ప్రతీకారం తీర్చుకుంటే మన దేశపు విలువ పెరుగు తుంది ? చక్రవర్తిని చంపిన వాడి కొక్కడికే మరణ శిక్ష వేస్తే చెక్రవర్తి అంతటి వాడి ఆత్మా శాంతిస్తుందా ? అది సరైన ప్రతీకారం అవుతుందా ? ఎన్నో కొన్ని లక్షల్లో జనాన్ని చంపకపోతే అది ఏమి ప్రతీకారం ? అని ఆస్ట్రియా వారు వారు ఆలోచించారు .జూన్ లో జరిగిన ఈ హత్యమీద జులై నెల అంతటా చెర్చలు జరిగాయి . ఈ చేర్చెల లో భాగంగా - చెక్రవర్తి మరణానికి ప్రతీకారం గా ఒక సంక్షోభాన్ని సృష్టించటానికి నిర్ణయం ఐంది . ఈ సంక్షోభానికి "జులై నెల క్రైసిస్ " అని పేరు .

.

రొండో ప్రపంచ యుద్ధము ఏమిటి **07 12-08-25**

ఆస్ట్రియా చక్రవర్తిని హతం చేసిన "ప్రిన్సిప్ "అతని అనుమాయిలు ఆరుగురిపై ఓ విచారణ జరిగింది . ఆ విచారణలో వీరు సెర్బియా దేశప్రభుత్వ నాయకత్వం తమకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని - తమ స్వంత ప్రయంత్నంతోనే చక్రవర్తిని హత్య చేయగలిగామని చెప్పకున్నారు . ఓ సామాన్యుడు ఆస్ట్రియా చక్రవర్తిని హత్య చేయగలిగాడు అంటే ఆస్ట్రియా దేశానికి ఎంతో తల ఒంపులు కదా ? అన్నట్లు అలోచించి "సెర్బియా దేశమే ఈ హత్య వెనక వున్నది " అని ఆస్ట్రియా దేశము ప్రకటించింది . దీనితో పాటు "సరే సెర్బియా ప్రభుత్వము వారు ఈ హత్య వెనుక లేరు అను కుందాము . కానీ ఈ పిన్సిప్ లాంటి వారిని తమ దేశములో తిరగనివ్వటం వారి నేరం కాదా ? " అని ప్రశ్నించారు .

హత్య చేసిన అనంతరం - ప్రిన్సిప్ సైనెడ్ అనే విషం మింగాడు . కానీ మరణించలేదు . మరుసటి 45 నిమిషాలలోపు ఇతని పై విచారణ మొదలైంది . ఇతడు " ఇది నా వ్యక్తిగత అజెండా - సెర్బియా ప్రభుత్వానికి - నేను చేసిన హత్యకు ఏమీ సంభంధం లేదు " అని చెప్పుకొచ్చాడు . Oskar Potiorek అనే ఆస్ట్రో -హన్గేరియన్ ఆర్మీ ఆఫీసర్ ఈ విచారణ చేపట్టాడు . విచారణ అనంతరం ఈయన వియన్నా కు {ఆస్ట్రియాకు అధికార కేంద్రం కు } ఒక టెలిగ్రామ్ ఇస్తూ -- " హంతకులకు , బెల్గ్రేడ్, నుండి {సెర్బియా దేశాని కి ముఖ్యపట్టణము నుండి } హత్యకు కావాల్సిన సాయ సామాగ్రి అందిందని నివేదిక ఇచ్చాడు .హంతకుడు తాను చేసిన ఈ హత్యతో సెర్బియా దేశానికీ ఏమీ సంభంధం లేదు అని చెపుతూ ఉండగా - ఈ మిలటరీ అధికారి - హత్యకు సెర్బియా దేశ నాయకత్వమే కారణమన్నట్లు ప్రభు భక్తి కొద్దీ ఈ నివేదిక ఇచ్చాడు .

ఈ హంతకులకు హంగేరీ మిలిటరీ వారినుండి ఎదో కొంత సమాచారం అందుతూ ఉండేదని - ఇంతకు మునుపు భాగంలో చెప్పుకున్నాము . ఇప్పుడు ఆవిషయం కూడా బయటపడింది . ఈ వెంటనే సెర్బియా తరఫున ఫ్రాన్స్ లో వుండే రాయబారి ఐన "మిలెన్కో వెస్నిక్" మరియూ సెర్బియా తరఫున రష్యా లో వుండే రాయబారి ఐన "మీరోస్లావ్ స్పాలజెకోవిక్" అనే వారు స్పందించి " హత్య జరపటానికి ఓ కుట్ర జరుగుతున్నదని సెర్బియా దేశము , ఆస్ట్రియా దేశాన్ని ముందే హెచ్చరించిందని - కాబట్టి ఇందులో సెర్బియా ను తప్పు పట్టాల్సిందేమీ లేదని ప్రకటన ఇచ్చి సెర్బియా దేశానికీ బాసటగా నిలబడ్డారు . ఈ ప్రకటన ఇచ్చిన బలంతో సెర్బియా ప్రభుత్వ అధినేతలు కూడా ఇదే వాదన తాము కూడా వినిపించి - జరిగిన హత్య తో తమకేమీ సంభంధం లేదని గట్టి గా నిలబడ్డారు .

ఆస్ట్రో -హన్గేరియన్ మరియూ జర్మన్ విదేశాంగ శాఖల కు చెందిన అధికారులు దీనిలో జోక్యం చేసుకొని "సరిగా ఎంక్వయిరీ చేయమని మీ దేశం తరఫున సెర్బియాని కోరండి " అని ఫ్రాన్స్ కు రష్యాకు అధికారికం గా లెటర్స్ రాసి వారిపై ఒత్తిడి కలగ చేశారు . మీరు కనుక మేము చెప్పినట్లు ఫ్రాన్స్ ని, రష్యాని కోరక పోతే "మీరు మా శత్రువులు అవుతారు - మా దండనకు గురి ఔతారు " అన్న హెచ్చరిక ఈ లెటర్లో అంతర్లీనంగా ఉన్నట్లు భావింపబడింది .

హత్య 28 జున్ 1914 లో జరగగా ఈ పరిణామాలన్నీ జూన్ 30 లోపుగా చోటు చేసుకున్నాయి . ఆస్ట్రియా దేశము మొత్తము ఆరుగురు హంతకులనూ సెర్బియా లోనే ఉంచి లోతుగా విచారించింది . ఆరుగురిలో ముగ్గురు --"ఓజిస్లావ్ ట్యాంకోసిక్" అనే సెర్బియన్ మిలిటరీ అధికారినుండి తమకు సహాయ సహకారాలు అందాయని చెప్పారు . ఈ మిలిటరీ అధికారి బ్లాక్ హాండ్స్ అనే సంస్థకు ముఖ్య సభ్యుడు . బ్లాక్ హాండ్స్ సంస్థ ఈ హత్యకు పధకం రచించిన ఉగ్రవాద సంస్థ . 1903 ప్రాంతములో సెర్బియా లో ఓ రాజవంశము వారి ప్రభుత్వము నడుస్తూ ఉంటే -ఈ మిలటరీ అధికారియే దానిని కూలతోయించాడనే ఓ అనుమానం కూడా ఆస్ట్రియా వారికి వుంది . ఇప్పుడు తమ చెక్రవర్తి హత్యలో కూడా ఈయన పేరు వినబడే సరికి అగ్గి గుండం భగ్గు మన్నట్లైంది .

హత్య తమ దేశంలో జరగటం వల్ల, సెర్బియాకే దీని పై లోతైన విచారణ చేయక - తప్పలేదు . హంతకుడు ప్రిన్సిప్ , కోద్దీ రోజుల పాటు సెర్బియాలో ఉన్నట్లు ,ఆయుధాలు బాంబులు

ఉపయోగించటంలో కొంత ట్రైనింగ్ మరియూ కొన్ని ఆయుధాలు పొందినట్లు తెలుస్తున్నదని సెర్బియా వారి విచారణలో తేలింది . ప్రిన్సిప్ Mlada Bosna అనే ఉగ్రవాద సంస్థలోని సభ్యుడని - ఇతనికి బ్లాక్ హాండ్స్ సంస్థతో ఏమీ సంభందం లేదని - కాబట్టి బ్లాక్ హాండ్స్ సంస్థలో సభ్యుడు గా వున్న తమ మిలిటరీ అధికారి "ఓజిస్లావ్ ట్యాంకోసిక్" హంతకుడు ప్రిన్సిప్ కు ఎదో ట్రైనింగ్ ఇచ్చాడని చెప్పటం లో నిజం లేదని ఓ నివేదిక ఇచ్చారు . ఇహ Mlada Bosna అనే ఉగ్రవాద సంస్థ "Bosnia and Herzegovina " దేశంలోని ఆస్ట్రో -హంగేరియన్ పాలనను అంతం చేయటానికి పాయానిచేస్తున్నదే కానీ దానికి సెర్బియా గురించి ఏమీ పట్టదు .

హంతకుడు గావ్రిలో ప్రిన్సిప్ పుట్టుక చేత "Bosnia and Herzegovina " బోస్నియా దేశపు పౌరుడు . జాతి సెర్బ్ . బోస్నియాలోనే నివసించేవాడు . హత్య చేయటం కోసం అని బోస్నియా నుండి సెర్బియా వచ్చాడు . ఇహ బోస్నియా కూడా ఆస్ట్రో -హంగేరియన్ రాజ్యములోని ఒకభాగమే . తీరా చూస్తే -సెర్బియాతో పాటు ఆస్ట్రియా రాజుల పాలనలో వున్న మరో రాజ్య మైన బోస్నియాలో నివసించే ప్రిన్సిప్ - సెర్బియా అనే ఇంకో రాజ్యానికి వచ్చి హత్య చేసాడు . ఇదేరకంగా హంతకుల గ్రూప్ లోని మొత్తము ఆరుగురిలో ఆరుగురూ బోస్నియా దేశపు పౌరులే అయినారు . వీరు బోస్నియాలో నే వున్నపుడు, మరియూ బోస్నియా నుండి బయలు దేరి సెర్బియా వస్తున్నపుడు వీరిని కనిపెట్టి - వీరి ని అరెస్ట్ చేయక పోవటం -అనే రాచరికపు వారి చేతకాని తనమే - ఈ హత్యకు కారణమని , ఇందులో సెర్బియాని తప్పు పట్టటానికి ఏముంది ? అని సెర్బియా ఎదురు వాదన కు దిగింది .సెర్బియా వాదనని ఆస్ట్రియా లెక్క చేయలేదు . సెర్బియా పై యుద్ధము చేసి దానిని దండించాలన్న ఆలోచనలు చేయసాగింది .

తరువాత ఏమి జరిగింది అనేది తరువాయి భాగంలో

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

రొండో ప్రపంచ యుద్ధము ఏమిటి **08**   12-08-25

ఆస్ట్రియా చక్రవర్తిని హతం చేసిన "ప్రిన్సిప్ "అతని అనుమాయిలు ఆరుగురిపై ఓ విచారణ జరిగింది . ఆ విచారణలో వీరు సెర్బియా దేశప్రభుత్వ నాయకత్వం తమకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని - తమ స్వంత ప్రయంత్నంతోనే చక్రవర్తిని హత్య చేయగలిగామని చెప్పుకున్నారు . ఓ సామాన్యుడు ఆస్ట్రియా చక్రవర్తిని హత్య చేయగలిగాడు అంటే ఆస్ట్రియా దేశానికి ఎంతో తల ఒంపులు కదా ? అన్నట్లు అలోచించి "సెర్బియా దేశమే ఈ హత్య వెనక వున్నది " అని ఆస్ట్రియా దేశము ప్రకటించింది . దీనితో పాటు "సరే సెర్బియా ప్రభుత్వము వారు ఈ హత్య వెనుక లేరు అను కుందాము . కానీ ఈ పిన్సిప్ లాంటి వారిని తమ దేశములో తిరగనివ్వటం వారి నేరం కాదా ? " అని ప్రశ్నించారు .

హత్య చేసిన అనంతరం - ప్రిన్సిప్ సైనెడ్ అనే విషం మింగాడు . కానీ మరణించలేదు . మరుసటి 45 నిమిషాలలోపు ఇతని పై విచారణ మొదలైంది . ఇతడు " ఇది నా వ్యక్తిగత

అజెండా - సెర్బియా ప్రభుత్వానికి - నేను చేసిన హత్యకు ఏమీ సంభందం లేదు " అని చెప్పుకొచ్చాడు . Oskar Potiorek అనే ఆస్ట్రో -హన్గేరియన్ ఆర్మీ ఆఫీసర్ ఈ విచారణ చేపట్టాడు . విచారణ అనంతరం ఈయన వియన్నా కు {ఆస్ట్రియాకు అధికార కేంద్రం కు } ఒక టెలిగ్రామ్ ఇస్తూ -- " హంతకులకు , బెల్గ్రేడ్, నుండి {సెర్బియా దేశాని కి ముఖ్యపట్టణము నుండి } హత్యకు కావాల్సిన సాయ సామాగ్రి అందిందని నివేదిక ఇచ్చాడు .హంతకుడు తాను చేసిన ఈ హత్యతో సెర్బియా దేశానికీ ఏమీ సంభందం లేదు అని చెపుతూ ఉండగా - ఈ మిలటరీ అధికారి - హత్యకు సెర్బియా దేశ నాయకత్వమే కారణమన్నట్లు ప్రభు భక్తి కొద్దీ ఈ నివేదిక ఇచ్చాడు .

ఈ హంతకులకు హంగేరీ మిలిటరీ వారినుండి ఎదో కొంత సమాచారం అందుతూ ఉండేదని - ఇంతకు మునుపు భాగంలో చెప్పుకున్నాము . ఇప్పుడు ఆవిషయం కూడా బయటపడింది .

ఈ వెంటనే సెర్బియా తరఫున ఫ్రాన్స్ లో వుండే రాయబారి ఐన "మిలెన్కో వెస్నిక్" మరియూ సెర్బియా తరఫున రష్యా లో వుండే రాయబారి ఐన "మీరోస్లావ్ స్పాలజెకోవిక్" అనే వారు స్పందించి " హత్య జరపటానికి ఓ కుట్ర జరుగుతున్నదని సెర్బియా దేశము , ఆస్ట్రియా దేశాన్ని ముందే హెచ్చరించిందని - కాబట్టి ఇందులో సెర్బియా ను తప్పు పట్టాల్సిందేమీ లేదని ప్రకటన ఇచ్చి సెర్బియా దేశానికీ బాసటగా నిలబడ్డారు . ఈ ప్రకటన ఇచ్చిన బలంతో సెర్బియా ప్రభుత్వ అధినేతలు కూడా ఇదే వాదన తాము కూడా వినిపించి - జరిగిన హత్య తో తమకేమీ సంభందం లేదని గట్టి గా నిలబడ్డారు .

ఆస్ట్రో -హన్గేరియన్ మరియూ జర్మన్ విదేశాంగ శాఖల కు చెందిన అధికారులు దీనిలో జోక్యం చేసుకొని "సరిగా ఎంక్వయిరీ చేయమని మీ దేశం తరఫున సెర్బియాని కోరండి " అని ఫ్రాన్స్ కు రష్యాకు అధికారికం గా లెటర్స్ రాసి వారిపై ఒత్తిడి కలగ చేశారు . మీరు కనుక మేము చెప్పినట్లు ఫ్రాన్స్ ని, రష్యాని కొరక పోతే "మీరు మా శత్రువులు అవుతారు - మా దండనకు గురి ఔతారు " అన్న హెచ్చరిక ఈ లెటర్లో అంతర్లీనంగా ఉన్నట్లు భావింపబడింది .

హత్య 28 జూన్ 1914 లో జరగగా ఈ పరిణామాలన్నీ జూన్ 30 లోపుగా చోటు చేసుకున్నాయి . ఆస్ట్రియా దేశము మొత్తము ఆరుగురు హంతకులనూ సెర్బియా లోనే ఉంచి లోతుగా విచారించింది . ఆరుగురిలో ముగ్గురు --"ఓజిస్లావ్ ట్యాంకోసిక్" అనే సెర్బియన్ మిలిటరీ అధికారినుండి తమకు సహాయ సహకారాలు అందాయని చెప్పారు . ఈ మిలిటరీ అధికారి బ్లాక్ హాండ్స్ అనే సంస్థకు ముఖ్య సభ్యుడు . బ్లాక్ హాండ్స్ సంస్థ ఈ హత్యకు పథకం రచించిన ఉగ్రవాద సంస్థ . 1903 ప్రాంతములో సెర్బియా లో ఓ రాజవంశము వారి ప్రభుత్వము నడుస్తూ ఉంటే -ఈ మిలటరీ అధికారియే దానిని

కూలతోయించాడనే ఒ అనుమానం కూడా ఆస్ట్రియా వారికి వుంది . ఇప్పుడు తమ చక్రవర్తి హత్యలో కూడా ఈయన పేరు వినబడే సరికి అగ్గి గుండం భగ్గు మన్నట్లైంది .

హత్య తమ దేశంలో జరగటం వల్ల, సెర్బియాకి దీని పై లోతైన విచారణ చేయక - తప్పలేదు . హంతకుడు ప్రిన్సిప్ , కోద్దీ రోజుల పాటు సెర్బియాలో ఉన్నట్లు ,ఆయుధాలు బాంబులు ఉపయోగించటంలో కొంత ట్రైనింగ్ మరియూ కొన్ని ఆయుధాలు పొందినట్లు తెలుస్తున్నదని సెర్బియా వారి విచారణలో తేలింది . ప్రిన్సిప్ Mlada Bosna అనే ఉగ్రవాద సంస్థలోని సభ్యుడని - ఇతనికి బ్లాక్ హాండ్స్ సంస్థతో ఏమీ సంభందం లేదని - కాబట్టి బ్లాక్ హాండ్స్ సంస్థలో సభ్యుడు గా వున్న తమ మిలిటరీ అధికారి "ఓజిస్లావ్ ట్యాంకోసిక్" హంతకుడు ప్రిన్సిప్ కు ఎదో ట్రైనింగ్ ఇచ్చాడని చెప్పటం లో నిజం లేదని ఓ నివేదిక ఇచ్చారు . ఇహ Mlada Bosna అనే ఉగ్రవాద సంస్థ "Bosnia and Herzegovina " దేశంలోని ఆస్ట్రో -హన్గేరియన్ పాలనను అంతం చేయటానికి పాయానిచేస్తున్నదే కానీ దానికి సెర్బియా గురించి ఏమీ పట్టదు .

హంతకుడు గావ్రిలో ప్రిన్సిప్ పుట్టుక చేత "Bosnia and Herzegovina " బోస్నియా దేశపు పౌరుడు . జాతి సెర్బ్ . బోస్నియాలోనే నివసించేవాడు . హత్య చేయటం కోసం అని బోస్నియా నుండి సెర్బియా వచ్చాడు . ఇహ బోస్నియా కూడా ఆస్ట్రో -హన్గేరియన్ రాజ్యములోని ఒకభాగమే . తీరా చూస్తే -సెర్బియాతో పాటు ఆస్ట్రియా రాజుల పాలనలో వున్న మరో రాజ్య మైన బోస్నియాలో నివసించే ప్రిన్సిప్ - సెర్బియా అనే ఇంకో రాజ్యానికి వచ్చి హత్య చేసాడు . ఇదేరకంగా హంతకుల గ్రూప్ లోని మొత్తము ఆరుగురిలో ఆరుగురూ బోస్నియా దేశపు పౌరులే అయినారు . వీరు బోస్నియాలో నే వున్నపుడు, మరియూ బోస్నియా నుండి బయలు దేరి సెర్బియా వస్తున్నపుడు వీరిని కనిపెట్టి - వీరి ని అరెస్ట్ చేయక పోవటం -అనే రాచరికపు వారి చేతకాని తనమే - ఈ హత్యకు కారణమని , ఇందులో సెర్బియాని తప్పు పట్టటానికి ఏముంది ? అని సెర్బియా ఎదురు వాదన కు దిగింది .సెర్బియా వాదనని ఆస్ట్రియా లెక్క చేయలేదు . సెర్బియా పై యుద్ధము చేసి దానిని దండించాలన్న ఆలోచనలు చేయసాగింది .

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి **? 09** 15-08-25

"ది జెర్మనీ బ్లాంక్ చెక్**"**

తమ చక్రవర్తిని హత్య చేయించింది సెర్బియా దేశమేనని - దానిపై యుద్ధము చేయటం ద్వారా గట్టి ప్రతీకారం తీర్చుకోవాలని ఆస్ట్రియా -- నిర్ణ ఇంచుకుంది . యుద్ధమే చేయాలనుకోవటానికి ఆస్ట్రియాకు ఇంకో కారణం కూడా వుంది . సెర్బు అనే జాతి ప్రజలు - సెర్బియా లోనే కాక ,

వేరే కొన్ని ఇతర దేశాల్లో కూడా మెజారిటీగా వున్నారు . ఆ దేశాల మీద కూడా ఆస్ట్రియా -హన్గేరి ఏ రాజ్య పాలన చేస్తున్నది .

సెర్బులు రష్యా యొక్క అండ చూసుకొని తాము మెజారిటీగా వుండే అన్ని దేశాలలో వేర్పాటు ఉద్యమాలు చేస్తూ ఆస్ట్రియా -హన్గేరి పాలన నుండి విముక్తి కోరుతున్నారు . ఇప్పుడు సెర్బియా కి కనుక గట్టి పాఠం చెప్పక పోతే - మిగతా దేశాలలోని సెర్బులు కూడా ఇలాగె పెచ్చ రిల్లి మా రాచరికం మీద తిరగపడతారు , అని భావించిన ఆస్ట్రియా - సెర్బియా తో అమీ తుమీ తేల్చుకునే యుద్ధాన్నే కోరుకుంటున్నది . అయితే తాము ఏమిచేసినా కానీ సెర్బులకు పెద్దదిక్కుగా ఉన్న రష్యా జోక్యం చేసుకోకుండా ఊరుకోదన్న సంగతిని కూడా ఆస్ట్రియా వారు మరిచిపోలేదు.

అందుకని అంటే సెర్బియా తో జరిగే యుద్ధములో తాము ఎదుర్కొన బోయే రష్యా సేనలను ద్రుష్టి లో పెట్టుకొని -- ఆస్ట్రియా వారు , జెర్మనీని తాము చేసే యుద్ధానికి మద్దతు ఇవ్వమని కోరారు .

ఇహ ఆ రోజులలో ప్రపంచములో ని గొప్ప సేనలను కలిగి వున్నది రష్యా మరియూ జెర్మనీ దేశాలే . జపాను చేతిలో రష్యా ఓటమి చవి చూసాక -జెర్మనీయే అతి గొప్ప సైనిక శక్తి గల దేశము అని ప్రపంచ దేశాలు అనుకో సాగాయి. ఇప్పుడు ఆ మాటను నిజం చేసే అవకాసం వచ్చిందని అనుకున్న జెర్మనీ ఆస్ట్రియాకి సాయం చేయటానికి ఎగిరి ముందుకు దూకింది . అదే దూకుడు లో - ముందు వెనుకలు ఆలోచించకుండా July 5, 1914, న ఆస్ట్రియా కు "blank cheque" అనేదానిని ఇస్తున్నట్లు ప్రకటించింది . ఓ బ్యాంకు యొక్క బ్లాంక్ చెక్ మనదెగ్గర ఉంటే దానిలో మన ఇష్టం వచ్చిన అమౌంట్ రాసుకొని డ్రా చేసి వాడుకోవచ్చు . ఈ జెర్మనీ బ్లాంక్ చెక్ అంటే - ఆస్ట్రియా దేశము , తనకు కావాల్సిన సైన్యము , మందు గుండు , బాంబులు, విమానాలు వంటివి ఎన్నికావాలంటే అన్ని జెర్మనీ నుండి తీసుకొని వాటితో సెర్బియా మీద యుద్ధము చేసుకోవచ్చు నని అర్థము . ఇదొక గొప్ప అహంకారంతో నిండిన హామీ .

జెర్మనీ తన బ్లాంక్ చెక్ ను ఇస్తూ " రష్యా సేనలు రంగప్రవేశం చేసే లోపునే మీరు సెర్బియా అంతు తేల్చేసేయండి " అనే సలహా కూడా ఇచ్చింది . జెర్మనీ ఇచ్చిన సలహాని పాటిస్తూ వెంటనే యుద్ధము స్టార్ట్ చేసి సెర్బియా దేశము యొక్క పని పట్టటమా ? , లేక , సెర్బియాకు వణుకు తెప్పించి- వాళ్ళచేత కాళ్ళు మొక్కించుకొని అక్కడితో ఆగిపోవటమా ? అనే రొండు విభిన్న ఆలోచనలు ఆస్ట్రియా అధికారులలో తలెత్తాయి .

ఏది ఏమైనా " ది జెర్మనీ బ్లాంక్ చెక్ " అనే హామీ ఆస్ట్రియా - వారి ప్రతీకార అగ్నికి ఆజ్యం పోసింది . ఇహ ఎవరు ఏమని అడ్డుపెట్టినా , సెర్బియా దేశపు పని పట్టి దానిని మట్టి కరిపించాల్సిందే అని ఓ - స్థిర నిర్ణయానికి వచ్చింది .
తాను ఆస్ట్రియాకు బ్లాంక్ చెక్ ఇస్తున్నాను అని July 5, 1914 న ప్రకటించిన జెర్మనీ -తదుపరి- క ఇంకొంత ఆలోచించుకొంది. ఫ్రాన్స్ మరియూ రష్యా లు మిత్ర దేశాలు . సెర్బియాకి మద్దతుగా వచ్చిన రష్యా సేనలకు ఫ్రాన్స్ జతకలుస్తుంది . ఈ రొండు సేనలు కలిసి సెర్బియా తరఫున - తనకు ఎదురుగా నిలబడితే వారిని తానేమీ చేయలేనేమో నని జంకింది. కానీ తన బ్లాంక్ చెక్ పై వెనక్కు తగ్గలేదు .దానిని రద్దుపరుచుకోలేదు .

ఈ బ్లాంక్ చెక్ పట్ల రష్యా ఏమీ తొందర పడక, దీని వల్ల ఏదన్నా యుద్ధము జరిగితే అది ఆస్ట్రియా -హన్గేరి, మరియూ సెర్బియా లమధ్య ఒక సామాన్య యుద్ధముగా ముగుస్తుంది లెమ్మని ఊరుకుంది . రష్యా ఈ యుద్ధానికి సిద్ధంగా లేకపోవటం కూడా ఇంకో కారణం . ఇంతే కాకుండా జెర్మనీ అండ చూసుకుని ఆస్ట్రియా ఏదో తెగ రెచ్చి పోవచ్చునని కూడా రష్యా వారికి తోచలేదు . ఆస్ట్రియా వారు యుద్ధానికి బదులు ఏదో దౌత్యపరమైన పరిష్కారాలే వెతుక్కుంటారులే అని కూడా అనుకుంది .

రష్యా త్రీవ్రంగా స్పందించని ఇటువంటి పరిస్థితులలో July 23, 1914 న ఆస్ట్రియా దేశము సెర్బియా దేశనికి ఒక హెచ్చర్రికను జారీ చేసింది .దీనికి "ది జులై అల్టిమేటం"అని పేరు. ఈ అల్టిమేటం ఏమిటో దీని సంగతులు ఏమిటో తరువాయి భాగంలో చూద్దాము

రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి .

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి **? 10** 17-08-25

"ది జులై అల్టిమేటం"

జెర్మనీ ఇచ్చిన "బ్లాంక్ చెక్" చూసుకొని, సెర్బియా దేశముపై నేరుగా దాడి చేయటమా ? లేక వాళ్ళని కాళ్ళ బేరానికి దింపటామా? అని ఆలోచనలో పడ్డ "ఆస్ట్రో -హుంగేరియ " దేశము చివరికి సెబియాతో యుద్ధము చేయటానికే మొగ్గు చూపి , 23 జులై 1914 న సెర్బియాకు ఓ అల్టిమేటం {తుది హెచ్చరికను} జరీ చేసింది . దీన్ని "ది జులై అల్టిమేటం" అంటారు . ఈ ఆల్టిమేటం లో వుండే అంశాలను పొందుపరచటానికి చాలా రోజుల కృషి జరిగింది . ఒకవేళ ఈ అల్టిమేటం ను సెర్బియా గనుక గౌరవిస్తే ఎట్లాగు ? అనే ఆలోచనలు కూడా వచ్చాయి . అందువలన సెర్బియా ఎటువంటి పరిస్థితులలోనూ ఈ అల్టిమేటం ను గౌరవించలేని విధంగా

దాని రూపకల్పన జరిగింది . ఒకవేళ గౌరవించినా గానీ - ఈ అల్టిమేటం తరువాత ఇంకో అల్టిమేటమ్ ఇచ్చి ఏమైనా సరే యుద్ధమే చేద్దాము అని ఆస్ట్రియా నిర్ణయించుకుంది .

తాను ఇచ్చిన అల్టిమేటమ్ కి కేవలం సెర్బియా మాత్రమే ఒప్పుకుంటే చాలకుండా ఉండేట్లు - రష్యా కూడా కొన్ని పాయింట్స్ ఒప్పుకోవాల్సిన అవసరం ఉండేటట్లు కూడా ఆస్ట్రియా జాగ్రత్త వహించింది . ఆస్ట్రియా వారు రష్యా ని ఇందులోకి ఎందుకు లాక్కువచ్చారు అంటే ? రష్యా దేశము --- సెర్బియన్ ప్రజలు చేసే పేర్పాటు ఉద్యమాలతో పాటు " బాల్కన్ " దేశాలు అని పిలవబడే దేశాలలోని ప్రజలు చేసే పేర్పాటు ఉద్యమాలకు కూడా మద్దత్తు నిస్తూ ఉంటుంది . బాల్కన్ అనేది ఒక పర్వత ము పేరు . బాల్కన్ పర్వతము సెర్బియా మరియూ బల్గేరియా ల మధ్య సరిహద్దులను ఏర్పరుస్తుంది . ఈ పర్వతము వున్న కారణంగా సెర్బియా దేశము బాల్కన్ దేశము అని కూడా అనబడుతుంది . బాల్కన్ పర్వతము విస్తరించి ఉన్న బల్గేరియా , గ్రీస్ , మోంటెనెగ్రో అనే దేశాలను కూడా బాల్కన్ దేశాలు అనే అంటారు . తన యుద్ధ అవసరాలకు ఈ బాల్కన్ దేశాల భూ భాగాలు ఉపయోగ పడతాయని భావించే రష్యా - ఈ బాల్కన్ దేశాల లోని పేర్పాటు ఉద్యమాలను ప్రోత్సహించి - ఆయా దేశాలలో తనకు అనుకూల వర్గము ఉండేట్లు చూసుకుంటూ ఉండేది .
ఈ బాల్కన్ దేశాలు నేరుగా ఆస్ట్రియా హంగేరీ చేతుల్లో లేక పోయినా గానీ--- ఇక్కడ కూడా వీరి ప్రాభవమూ / మాటే చెల్లుతూ ఉండేది .ఈ బాల్కన్ ఉద్యమాల వల్ల కూడా ఆస్ట్రియా హంగేరీకి తలనొప్పులు ఉండేవి . ఇవి సెర్బుల ఉద్యమాలు కలుగ చేసే తల నొప్పులకు అదనం . ఇహ రష్యా ఈ బాల్కన్ మరియూ సెర్బుల ఉద్యమాలను ప్రోత్సహిస్తూ వచ్చీ వచ్చీ తమను తుద ముట్టిస్తుందేమో అనే భయం ఆస్ట్రియా కి ఉండేది . అందువల్ల ఈ బాల్కన్ గొడవల నేపథ్యంలో -- ఆస్ట్రియా రష్యాని ఒక ముఖ్య సెత్రువు కింద చూసేది .
ప్రపంచములోని అతి గొప్ప మిలిటరీ ఐన జెర్మనీ మిలటరీ తన పక్షము న వున్నది కాబట్టి - పనిలో పనిగా బాల్కన్ దేశాలకు అండగా నిలుస్తున్న రష్యా పని కూడా పట్టి అన్ని తలనొప్పులనూ ఒకే సారి వదిలించుకోవాలి అనుకుంటున్నట్లు - ఆస్ట్రో- హంగేరీ తన జులై అల్టిమేటం ను రూపొందించింది . ఈ అల్టిమేటం లోని పాయింట్లను సెర్బియా ఒప్పుకుంటే - సెర్బియా తో పాటు రష్యా కూడా ఆస్ట్రియాకి తల ఒంచి న్నట్లే అవుతుంది . అంతిమంగా రష్యా సేనలు జెర్మనీ మరియూ ఆస్ట్రియా సేనలకు దడిచినట్లు కూడా అవుతుంది .చివరాఖరుకు జెర్మనీ సేనలే ప్రపంచపు నెంబర్ వన్ సేనలు అని రష్యాచేత ఒప్పించి నట్లు కూడా అవుతుంది. ఈ అల్టిమేటం జర్మనీకి ఆమోదయోగ్యం ఐంది .
23 జులై 1914 న ఇచ్చిన ఈ అల్టిమేటం లో -- "సెర్బియా దేశము సెర్బులు చేసే ఉద్యమాలను నేరుగా ఖండించాలని ,తద్వారా ఆస్ట్రియా -హస్గేరి , చక్రవర్తుల ప్రాభవాన్ని వారి రాజ్య విస్తీర్ణాన్ని తగ్గించే పనులు మానుకోవాలని" సెర్బియాని హెచ్చరించారు .
23 జులై 1914 న ఆస్ట్రియా -హస్గేరి ఇచ్చిన అల్టిమేటం కు సెర్బియా దేశము July 25, 1914 న పాక్షిక ఆమోదం తెలిపింది . ఆస్ట్రో -హస్గేరియన్ అధికారులు దానిని July 28, 1914 న తిరస్కరించి అదే July 28: న సెర్బియా మీద యుద్ధము ప్రకటించారు .

- 30 జులై 1914 న "ది రష్యన్ ఎక్స్‌పెడిషనరీ ఫోర్స్ ఇన్ ఫ్రాన్స్ " అనే పేరుతో రష్యా తన సేనలను ఫ్రాన్స్ మరియూ గ్రీసు{ గ్రీసు ఒక బాల్కన్ దేశము రష్యాకు పట్టు వున్నా దేశము కాబట్టి } వేపు పంపింది . ఈరకంగా తన సేనలను పంపటం ద్వారా ,ఆస్ట్రియా -హన్గేరి ని అదుపులో పెట్టాలి అని మాత్రమే రష్యా అనుకున్నది . కానీ జర్మనీ అనవసర జోక్యం చేసుకొని " నీ సేనలను వెనక్కు పిలుచుకో " అంటూ రష్యా కు ఓ హెచ్చరిక జరీ చేసింది . రష్యా అందుకు తిరస్కరించింది . ఫలితంగా August 1, 1914. న తాను రష్యాతో యుద్ధానికి దిగుతున్నట్లు జెర్మనీ ప్రకటించింది.
దీనితో "ది రష్యన్ ఎక్స్‌పెడిషనరీ ఫోర్స్ ఇన్ ఫ్రాన్స్ " సేనలలో కొన్ని జర్మనీ మరియూ ఆస్ట్రో -హన్గేరియన్ ఎంపైర్ మీద పోరాడటానికి , మరికొన్ని సేనలు ఫ్రాన్స్ కు వెళ్లి ఫ్రాన్స్ సైన్యానికి మద్దతుగా నిలవటానికి నిర్దేశింపబడినాయి .

//// జర్మనీ రష్యాపై యైద్ధానికి ప్రకటన అయితే చేసిందే కానీ -- ఎదోరకముగా రష్యా సేనలు ఫ్రాన్స్ సేనలతో జత కట్టితే - ఆ వుమ్మడి సైన్యాన్ని తానేమీ చేయలేనేమో అని జంకింది . దీనికి విరుగుడు గా -- రష్యా ఫ్రాన్సులో అడుగు పెట్టేలోగా ఫ్రాన్స్ ను జయించి రష్యా సేనలు పోయి కలవటానికి ఫ్రాన్స్ సేనలు అనేవే లేకుండా చేసి పారేయాలనే నిర్ణయం తీసుకుంది . ఈ నిర్ణయాన్ని The Schlieffen Plan అంటారు .
రష్యా సేనలు ఫ్రాన్స్ కు చేరకముందే ఫ్రాన్స్ ను జయించటం తనకు చిటికెలో పని అని, అంటే అప్రమత్తంగా లేని ఎదుటపడ్డ వాడి మొఖాన్ని ఫెటీల్మని పగలగొట్టటం అంత ఈజీ అని జెర్మనీ కి నమ్మకం కుదరటం వల్ల ఇలాంటి నిర్ణయం తీసుకుంది .

ఈ ప్లాన్ ప్రకారము August 4, 1914. న జెర్మనీ దేశము బెల్జియం పై దాడికి దిగింది . ఫ్రాన్స్ పై బదులు బెల్జియం పై ఎందుకు అంటే ? బెల్జియం ఓ చిన్న దేశము. ఫ్రాన్స్ తో 620 కిలో మీటర్ల సరిహద్దు కలిగి ఉంటుంది . ముందుగా ఈ బెల్జియాన్ని జయించి ఈ సరి హద్దు ను స్వాధీనం లోకి తీసుకొని అటుకుండా ఫ్రాన్సును జయించి , రష్యా కలుసుకోవటానికి ఫ్రాన్స్ సేనలు అనేవే లేకుండా చేయాలని జెర్మనీ ఈ యుద్ధాన్ని ప్రకటించింది . ముందుగా బెల్జియం ను గెలవటము - అటుపై ఫ్రాన్స్ ని గెలవటమూ రెండూ కూడా తనకు చిటికలో పని అని జెర్మనీ .నమ్ముకున్నది అనే సంగతిని మనము మరిచి పోవద్దు.

దీని ముందు భాగం కోసం ఇదే ఫేస్బుక్ లో ww1rk8 అని దీనితరువాయి భాగం కోసం Ww1rk10 అని సెర్చ్ చేయటం ద్వారా చదవవచ్చు.
రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

నేను రాస్తున్న ఈ వ్యాసాలు చదివి ఆస్ట్రియా లో నివసిస్తూ వున్న తెలుగు వారొకరు - ఇలా కామెంట్ చేశారు - "ఆస్ట్రియా దేశంలో ఉండడం మొదలుపెట్టినప్పటినుండీ, సౌండ్ ఆఫ్ మ్యూజిక్ ఫిలిం అంటే వివరంగా తెలిసింది.మీ రైటప్ వల్ల ఆస్ట్రియా, జర్మనీ దేశాల గురించి తెలుస్తోంది." అని . వారి ఈ

కామెంట్ - నేను మరిన్ని ఇలాంటి సంగతులు రాయటానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది . నేను భారత దేశాన్ని డాటాను కదా అని సంతోషం వేసింది .

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి - 11

జెర్మనీ దేశము, The Schlieffen Plan అనే ప్లాన్ ప్రకారము August 4, 1914. న బెల్జియం పై దాడికి దిగింది అని దీనికి ముందు భాగములో చెప్పుకున్నాము . ఇదే ప్లాన్ ప్రకారము అంతకు మునుపే అనగా August 1, 1914. న -జెర్మనీ - రష్యా పై కూడా యుద్ధము ప్రకటించింది . రష్యా సేనలు సెర్బియా దేశానికి మద్దతు గానూ - ఆస్ట్రియా దేశానికీ వ్యతిరేకంగాను -ముందుకు కదలాగానే జెర్మనీ ఈ యుద్ధ ప్రకటన చేసింది .
August 1, 1914. న -జెర్మనీ - రష్యా యుద్ధము ప్రకటించింది
August 3, 1914: న జర్మనీ ఫ్రాన్స్ పై యుద్ధము ప్రకటించింది . ఫ్రాన్స్ ను జయించి ఫ్రాన్స్ సేనలు అన్న పేరుతో ఏ సేనలూ లేకుండా చేయాలనీ , ఫ్రాన్స్ వైపు వస్తున్న రష్యా సేనలు ఫ్రాన్స్ సేనలు అన్నవే లేకపోతే తాము ఎవరిని కలుసుకోవాలో తెలీక వెనక్కి వెళ్లి పోతాయి అనే ఉద్దేశ్యం తో ప్రకటించిన యుద్ధము ఫ్రాన్స్ పై ప్రకటించిన యుద్ధము
August 4, 1914 న జెర్మనీ బెల్జియం పై యుద్ధము ప్రకటించింది . - బెల్జియం కుండా వెళ్లి ఫ్రాన్స్ ను తేలికగా జయించటం కోసం ప్రకటించ బడినదే బెల్జియం పై యుద్ధము.
August 1, 1914. న - - రష్యా పై జెర్మనీ ప్రకటించిన యుద్ధము గురించి మరింత వివరంగా . నేరుగా రష్యా మీద కూడా యుద్ధము ప్రకటిస్తే - రష్యా సేనలు తమ దేశ రక్షణకు మొదటి ప్రాధాన్యము ఇస్తూఫ్రాన్స్ వేపు కదలనే కదలవు అనే ఉద్దేశ్యంతో ప్రకటించబడిన యుద్ధము . .మొత్తము మీద , Schlieffen ప్లాన్ యొక్క స్వరూపము ఇదే. ఈ మొత్తము ప్లాన్ లోనూ తాను బెల్జియం మరియూ ఫ్రాన్స్ ను గెలవటం చిటికెల మీద పని అని అనుకున్నందువలనే ఏమీ గ్యాప్ ఇవ్వకుండా జర్మనీ ఈ వరుస యుద్ధ ప్రకటనలు చేసింది .

యుద్ధం ప్రకటించగానే సరిగాదు .సేనలను కూడా వెంటనే కదిలించాలి . లేకపోతే ఎదుటి దేశాలు ప్రతిఘుంటించటానికి కావాల్సిన బలాన్ని కూడగట్టుకుంటాయి .అందువలన జర్మనీ రష్యా పై యుద్ధము ప్రకటించి న వెంటనే - తన సేనలను ఈస్టర్న్ ఫ్రంట్ అనే దిక్కుకు వేపు పంపింది . ఈస్టర్న్ ఫ్రంట్ అంటే రుమేనియా వైపు అని . వరల్డ్ వార్ వన్ రోజుల్లో రుమేనియా దేశానికి రష్యాతో సరిహద్దు ఉండేది .నేడు రుమేనియా ఉక్రేన్ తో సరిహద్దు కలిగి వుంది . అప్పటి రష్యాకి, రుమేనియాకి మధ్య "ప్రుట్ " అనే నది ప్రవహిస్తూ రెండుదేశాలకు సరి హద్దుగా వుంది . ఈ ప్రుట్ నది రుమేనియాకి ఈస్టర్న్ దిక్కులో వున్నది ఉంటుంది కాబట్టి దీనిని ఈస్టర్న్ ఫ్రంట్ అంటారు . రష్యాతో యుద్ధము చేయాలంటే జెర్మనీ దేశము ఈస్టర్న్ ఫ్రంట్ వైపు వెళ్లక తప్పదు . కాబట్టి జెర్మనీ ఈ వైపు వెళ్ళింది . దీన్ని "ది ఈస్టర్న్ ఫ్రంట్ యుద్ధము" అంటారు .

ఫ్రాన్సుని గెలవాలని జెర్మనీ బెల్జియం పైకి పోయింది . కానీ రుమేనియా విషయంలో అలాకాదు - రాశ్యాని ఎదుర్కోవాలంటే అటువైపు వెళ్లక తప్పదు కాబట్టి వెళ్ళింది .ఇహ రుమేనియా విషయానికి వస్తే అది తటస్తంగా వుండే దేశము . అందువలన మౌనం వహించింది- కానీ ఈ మొదటి ప్రపంచపు యుద్ధము మధ్యలో అంటే 1916 లో అల్లైడ్ పవర్స్ అనబడే ఫ్రాన్స్ , బ్రిటన్ , రష్యా తో చేతులు కలిపింది .

రష్యా మీద జర్మనీ వరుస విజయాలు సాధించింది . 1917 అక్టోబర్ లో రష్యాలో ఒక విప్లవం వచ్చిందని అందరికీ తెలుసు - మరి 1914 అంటే - ఈ విప్లవానికి కావాల్సిన పూర్వ రంగము రష్యాలో తయారవుతూ - దేశములో అనేక అలజడులు పుడుతూ వున్న రోజులు . ఆయిదువల్ల రష్యా ఈ యుద్ధములో పట్టు కనపర్చలేక పోయింది . దీనితో జెర్మనీ రష్యా నుండి చాలా పెద్ద భూభాగాన్ని గెలుచుకుంది . బెలారస్ , మరియూ పోలాండ్ కు చెందిన కొన్ని భూభాగాలు కూడా ఇందులో వున్నవి .ఆనాటి పోలండు లోని పెద్దభాగము రష్యా వారి పాలనలో ఉండేది .దీనిని The Congress Poland, అంటారు . ఈ భాగాన్ని జెర్మనీ జయించింది .బెలారస్ దేశము- రష్యా మరియూ ఆస్ట్రియా మధ్య పంచుకో బడి ఉంటుంది . రష్యా చేతుల్లో వున్న బెలారస్ ను జెర్మనీ గెలిచింది . రష్యా వెనుకంజ వేసింది . అయితే రష్యా నుండి ఫ్రాన్స్ వైపు బయలు దేరిన రష్యా సేనలు మాత్రం వెనక్కి పోలేదు .ఆ సేనలను పంపిన Tsar Nicholas II ఈ సేనలకు నాయకత్వం వహించి వాటిని ముందుకు కదిలించాడు . Tsar Nicholas II అంటే రష్యా దేశపు చెక్రవర్తి . జెర్మనీ చేతిలో రష్యా ఒడి పోవటం వల్ల తన దేశపు మిలటరీ ఆత్మ స్థైర్యము దెబ్బ తినవచ్చునేమోననే భయంతో ఈయన తన సేనలను ముందుకు కదిలించాడు .
మొదటి ప్రపంచ యుద్ధములో జర్మనీ ఎలా ఒడి పోయింది అనేది తరువాతి భాగంలో .

రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

.మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి -12 20-8-25

July 28: 1914 న ఆస్ట్రియా -హన్గేరి -- సెర్బియా దేశము మీద యుద్ధము ప్రకటించింది . దీనికి ప్రతిగా ,రష్యా జులై 29 1914 న తన కొన్ని సేనలను ఫ్రాన్స్ మరియూ గ్రీసు దేశం వేపు పంపింది . ఈరకంగా తన సేనలను పంపటం ద్వారా ,ఆస్ట్రియా -హన్గేరి ని అదుపులో పెట్టాలి అని మాత్రమే రష్యా అనుకున్నది . కానీ జర్మనీ మధ్యలో జోక్యం చేసుకొని " నీసేనలను వెనక్కు పిలుచుకో " అంటూ August 1, 1914 న రష్యా కు ఓ హెచ్చరిక జారీ చేసింది . రష్యా అందుకు తిరస్కరించటం వాళ్ళ అదే 1, 1914. న జెర్మనీ రష్యాతో యుద్ధము ప్రకటించింది. ఇప్పుడు రష్యా తన పూర్తి సైన్యాన్ని తన మిత్రదేశమైన ఫ్రాన్స్ వైపుకు తిప్పింది . ఫ్రాన్స్ సేనలు రష్యా సేనలు ఒకటిగా అయ్యే లోపునే బెల్జియం మీదుగా వెళ్లి ఫ్రాన్స్

ను జయించి వేయాలని నిర్ణయం తీసుకున్న జెర్మనీ , ఆగష్టు 04 -1914 న , బెల్జియం మీద యుద్ధానికి దిగింది . దీనిపై స్పందించిన బ్రిటన్ -అదే August 4, 1914 న , బెల్జియం కు మద్దతుగా తాను జెర్మనీ పై యుద్ధానికి దిగుతున్నట్లు ప్రకటించింది .
. ఇలా మొదటి ప్రపంచ యుద్ధము మొదలైంది .
ఇక బెల్జియం సంగతికి వద్దాము . బెల్జియం దేశము ఎవరి పక్షమూ వహించని తటస్థ దేశము గా ఉండాలని - దాన్ని అలాగే ఉంచాలని - బెల్జియం అలా తటస్థ దేశము గా ఉన్నంత కాలము దాని జోలికి ఎవరూ పోరాదు అనీ గతం లో ఎన్నడో బ్రిటన్ వారు ఒక ఒప్పందం ప్రవేశపెడితే - జెర్మనీ వారు కూడా అందుకు ఒప్పుకున్నారు . కానీ ఇప్పుడు అదే జెర్మనీ -- అదే బెల్జియం మీద దాడికి దిగటం బ్రిటిష్ వారికి కోపం తెప్పించింది. బెల్జియం గురించి తాము పెద్దమనిషిగా ఉంటూ చేసిన నిర్ణయాలను జెర్మనీ అగౌరవ పరచటంతో , అవమానాల పాలైన పెద్దమనిషి తరహాలో బ్రిటన్ August 4, 1914 న జెర్మనీ పై యుద్ధము ప్రకటించింది . ఏ రోజున అయితే జెర్మనీ బెల్జియం పై యుద్ధానికి దిగిందో అదే August 4, 1914 రోజున బ్రిటన్ జెర్మనీపై యుద్ధానికి దిగింది .
తేలికగా ఓడి పోతుంది అని జెర్మనీ చే అంచనా కట్టబడ్డ బెల్జియం దేశము - తన ప్రభుత్వాన్ని తాత్కాలికంగా ఫ్రాన్స్ లో ఏర్పాటు చేసి - ఫ్రాన్స్ వారి సాయంతో జెర్మనీని ఎదుర్కోవటం మొదలు పెట్టింది. మెరుపు వేగముతో ముగిసే యుద్ధము- అని జెర్మనీ అనుకున్న బెల్జియం యుద్ధము కాస్తా నత్తవేగానికి దిగింది . జెర్మనీ సేనలు కొన్ని ఆగష్టు 01 1914 -నుండీ రష్యా తో యుద్ధములో నిమగ్నం ఐ వున్నాయి . ఆగష్టు- 04 -1914 నుండి కొన్ని సేనలు బెల్జియంతో యుద్ధములో నిమగ్నం ఐ వుంది. జెర్మనీ ఆటూ ఇటూ కూడా ఇరుక్కుపోయివుంది . ఇది కాక సడన్ గా బ్రిటన్ వచ్చి ఇరుక్కుపోయివున్న జర్మనీ మీద మూలిగే నక్క మీదపడ్డ తాటికాయలా పడింది . ఆస్ట్రియా -హంగేరి , ది ఒట్టోమన్ ఎంపైర్ , మరియూ బల్గేరియా వంటి దేశాలు జెర్మనీ పక్షం నిలిచాయి . ఈ యుద్ధానికి ముందు జెర్మనీకి అనుకూలంగా వున్నా ఇటలీ దేశము ఈ యుద్ధము సందర్భంగా బ్రిటన్ వైపు నిలబడింది . ఇలా ప్రపంచ ముఖ్య దేశాలు రెండు వర్గాలుగా విడి పోయి యుద్ధములో పాలు పంచుకోవటం వల్ల ఇది ప్రపంచయుద్ధము ఒకటి గా పేరు తెచ్చుకుంది .
అప్పటి వరకూ జరిపిన యుద్ధముతో జెర్మనీ కి చెందిన అన్ని రంగాలు - వనరులూ దెబ్బతిని వున్నాయి . అప్పుడే రంగంలోకి దిగిన బ్రిటన్ చేతిలో బలము వనరులూ అన్నీ తాజాగా వున్నాయి . బ్రిటన్ కి సాయంగా ఫ్రాన్స్ , రష్యా , ఇటలీ , జపాన్ , ది యునైటెడ్ స్టేట్స్ , మరియూ బ్రిటిష్ వారి వలస రాజ్యాలుగా వున్నా కెనడా , ఆస్ట్రేలియా , అండ్ ఇండియా నిలబడ్డాయి .అందువలన బ్రిటన్ మరియూ దాని మిత్ర దేశాలు జెర్మనీ పై తేలికగా గెలుపు సాధించాయి .

ఇందులో జెర్మనీ ఓటమి చెందిందని వేరే చెప్పనక్కరలేదు . ఇంతకు మునుపు బెల్జియం దేశము తన ప్రభుత్వాన్ని తరలించుకు వెళ్లి ఫ్రాన్సులో పెట్టుకుని అక్కడనుండి యుద్ధము జరిపింది అని చెప్పుకున్నాము , అందువల్ల జెర్మనీ దేశము- బెల్జియం దేశంలోని "స్పా" అనే

పట్టణంలో తన యుద్ధ కార్యాలయాన్ని పెట్టుకుంది . స్పా పట్టణములో వున్నా నీటిలో అనేక మినరల్స్ యొక్క సుగుణాలు ఉన్నాయని - ఆ నీటితో చేసే స్నానము జబ్బులను తగ్గిస్తుంది అనే నమ్మకము బెల్జియం లో వుంది . మీరు స్టార్ హోటల్ లో వున్న స్పా అనే స్నాన శాల గురించి వినేవుంటారు . స్నాన సాలాలకు స్పా అనే పేరు ఈ పట్టణము పేరు మీదుగా ఒచ్చింది .
మొదటగా ఈ స్పా పట్టణములో వున్నా మిలటరీ ఆఫీస్ వారు - యుద్ధములో జెర్మనీ పరిస్థితి దారుణంగా వుంది అంటూ - జెర్మనీకి చెక్రవర్తి ఐన Emperor Wilhelm II కు మరియూ విదేశాంగ శాఖలకు తెలియ చేశారు . . Quartermaster క్వార్టర్ మాస్టర్ అనగా యుద్ధానికి సంభందించిన ఆయుధాలను - సప్లై లను సమకూర్చి పెట్టే అధికారి "జనరల్ ఎరిక్ లుడేండోర్ఫ్" ఇక మనము రెండు గెంటలకు మించి యుద్ధము చేసే టందుకు సరిపెడియాన్ని ఆయుధాలు కలిగి లేము - అందువలన కాల్పుల విరమణకు ఆదేశించండి "అని తానూ ఓ నివేదిక ఇచ్చాడు .
చివరికి జెర్మనీ రష్యా , ఫ్రాన్స్ మరియూ బ్రిటన్ లతో యుద్ధ విరమణ ఒప్పందం కోసం ప్రతిపాదనలు చేసింది .ఈ ప్రతిపాదన ఆధారంగా "the Armistice of Compiègne 1918 "అనే పేరున ఇరుపక్షాల మిలటరీల మధ్య ఒక మిలిటరీ అవగాహనా ఒప్పందం కుదిరింది .అందువల్ల November 11, 1918. న అధికారికంగా ప్రపంచ యుద్ధము ఒకటి -ముగిసింది . యుద్ధము మిగిసినాక ఏమైంది అన్నది తరువాతి భాగంలో --

చన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

మొదటి ప్రపంచ యుద్ధము ఏమిటి- పార్ట్ **13**

యుద్ధము ముగిసినాక ఏమయిందిరా నాయనా ?

వరల్డ్ వార్ I, తరువాత December 1, 1918 న సెర్బియా దేశము స్లోవేనియన్స్ {స్లావ్స్ }, క్రోట్స్ , and సెర్బ్స్ అనే జాతి ప్రజలు వుండే రాజ్యాలతో కలిసి - తన పేరును యుగోస్లేవియా గా మార్చుకొని కొత్త దేశంగా అవతరించి -1921 నుండీ రాచరికపు పాలన లోకి పోయింది

ఆస్ట్రో -హంగరీయ దేశములోని రాచరికం రద్దు అయి పోయి తన బోర్డర్స్ ను మార్చుకుంది . అంటే వీరి దేశానికీ చుట్టూ పక్కల వున్నా దేశాల వారు వీరి భూ భాగాన్ని కొంచెం లాక్కుని తమలో కలుపుకున్నారు . "ఆస్ట్రియా - హంగేరీ "అనే ఒక పేరుతో ఒకే దేశము గా వున్న భూ భాగము ఆస్ట్రియా మరియూ హంగేరీ అనే రెండు దేశాలుగా మారింది .
బెల్జియం దేశము ఆర్ధికంగా ఎంతో నష్టపడి తిరిగి జీరో నుండి మొదలు పెట్టాల్సి వచ్చింది ,

ఫ్రాన్స్ కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి . యుద్ధము ఆధారంగా ఎన్నో సంస్కరణలు చేసుకుంది
.
అందులో స్త్రీ శక్తికి పెద్ద పీట వేయటం ముఖ్య మైనది . వారి కార్ల తయారీ రంగం కూడా ఊపు అందుకుంది .
ఇక రష్యా విషయానికి వస్తే - యుద్ధ కాలంనాటి కి రష్యాలో చెక్రవర్తి యొక్క పాలన ఉండేది .ఈ యుద్ధములో అనేకమంది రష్యన్ సైనికులు మరణించి ఎంతో ఆర్థిక నష్టం కలుగుతూ ఉండటంతో తో రష్యా ప్రజలలో రాచరిక పాలనపై నిరసన పెరిగింది . దీని కారణంగా యుద్ధము జరుగుతున్నా కాలం లోనే అంటే అక్టోబర్ 1917 లో రష్యాలో విప్లవం వచ్చింది .
ఇహ బ్రిటన్ దేశము ఆర్థికంగా దివాళా అంచుకు చేరింది . లిబరల్ పార్టీ అనే రాజకీయ పార్టీ వారు బలహీన పడి లేబర్ పార్టీ అనే వారు బలం పుంజుకున్నారు.
రష్యా ఫ్రాన్స్యు బ్రిటన్లకు సహాయంగా యుద్దములోకి కి వచ్చి నిలిచిన అమెరికా కి ఏమి జరిగిందో చూద్దాము .----- జెర్మనీ వారి క్వార్టర్ మాస్టర్ . అంటే జెర్మనీ చేతిలో వున్న ఆయుధాలను లెక్క చూసే ఆయన యుద్ధాన్ని ఆపుకోవాలని - అమెరికన్ ప్రెసిడెంట్ వుడ్రో విల్సన్ January 8, 1918 న,యుద్ధం ముగింపుకు శాంతి స్థాపనకు అంటూ చేసిన ప్రతి పాదనలు జెర్మనీ కూడా ఒప్పుకోతగ్గవే నని కూడా రికమండ్ చే సాడు . వుడ్రో ప్రతిపాదనలు ప్రపంచ శాంతి నెలకొనాలంటే రాచరికాలు పోయి ప్రజాస్వామ్యాలు రావాలని చెపుతాయి. అందువల్ల జర్మన్ చెక్రవర్తి ఐన Kaiser Wilhelm II జెర్మనీ దేశానికీ చివరి చెక్రవర్తిగా మిగిలాడు . చివరికి రెండు పక్షాల మధ్యా "ది ట్రీటీ అఫ్ వేర్సైల్లెస్ Treaty of Versailles " అనే పేరిట ఒక ఒప్పందం జరిగింది . Versailles అనేది ఫ్రాన్స్ లోని పారిస్ లోని ఓ ప్రాంతము . హాల్ అఫ్ మిర్రర్స్ - అద్దాల గది అనే గదిలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. నా చిన్న తనం లో కాస్త శ్రీమంతులు తమ ఇంటిలో అద్దాల గది కట్టించుకుని ఆనందించే వారు . వారి కి ఈ హాల్ అఫ్ మిర్రర్ స్ ఏదన్నా స్ఫూర్తి ని ఇచ్చిందా అనే ది ఇప్పటి మనకు తెలియదు . ఈ ఒప్పందాలలో "ఈ ఒప్పందం మూలంగా ఇకముందు "ఇలాంటి యుద్ధాలు ఆపుకోవాల్సిన పనిలేదు" , కానీ ఇప్పటి ఈ యుద్ధము ఆపు చేసుకోని, శత్రుత్వాలు మరిచి పోవటానికి ప్రపంచ శాంతిని నెలకొల్పుకోవటానికి ఈ ఒప్పందాన్ని వాడుకోవాలని రాసుకున్నారు . అందువలన జెర్మనీ కి రెండో ప్రపంచ యుద్ధానికి తెరతీసే అవకాశం చిక్కింది.
గెలిచిన దేశాల వారు జెర్మనీ మీద దాని మిలిటరీ మీద దాని ఆర్థిక వ్యవస్థ మీద దాని భూభాగాల మీద ఎన్నో కఠిన నిభందనలను అమలు చేశారు . ఈ నియమాలను చూసి జెర్మన్లు తాము ఎన్నో హీనా భావాలకు అవమానాలకు గురి అయినట్లు భావించుకొని కుంగి పోయారు .ఈ పరిస్థితులు మరియూ యుద్దములో ఓడిపోయినాము అని జెర్మన్లు పడిన మనో వేదన -జర్మనీలో వుండే నాజీ పార్టీ త్వరితగతిన ప్రజల ఆదరణ పొందటానికి పనికి వచ్చాయి . నాజీలు రెండో ప్రపంచ యుద్దానికి కారకులైనారు . జర్మనీ లోని పెద్ద భూభాగమును తీసుకు వెళ్లి ఫ్రాన్స్ కు కలిపారు . జెర్మనీ సైజు ను తగ్గించారు . ఈ రకంగా ఫ్రాన్స్ మరియూ జెర్మనీ భూభాగాల దృష్ట్యా సమ ఉజ్జీలైన దేశాలుగా ఉండేట్లు చూసారు .జర్మనీ నౌకాదళం పై , జెర్మనీ ఎన్ని విమానాలు కలిగి ఉండాలనే దాని మీద కూడా ఆంక్షలు పెట్టారు .

అమెరికన్ ప్రెసిడెంట్ వుడ్రో విల్సన్ January 8, 1918 న, 14 పాయింట్ లు కల ఒక ప్రతిపాదన చేసి - అందులోని -ఈ పాయింట్లను ఆచరించటం ద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని చెప్పాడు .అటుతరువాత 11 November 1918 న ఈ మొదటి ప్రపంచ యుద్ధము ముగిసింది. అటు తరువాత అమెరికా ప్రపంచ శాంతిని కోరుకునే పెద్దన్న పాత్రలోకి దిగి ఎదిగింది . అదే పాత్రను ఇప్పటికీ మనము చూస్తూ వున్నాము .
వుడ్రో విల్సన్ ప్రెవేశ పెట్టిన 14 పాయింట్స్ ను వేరే ఆర్టికల్ గా రాసాను .
ఇంతటితో ప్రపంచ యుద్ధము ఒకటి ఏమిటి ? అనేది సమాప్తము ఐ పోయింది.

రచన సేకరణ వివరణ వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి.

The end

ఈ చారిత్రకపు కథనంపై

లలిత రాయప్రోలు అనే వారు ఇలా కామెంట్ చేశారు **-** అదేమిటంటే **"**ఆస్ట్రియా దేశంలో ఉండడం మొదలుపెట్టినప్పటినుండీ**,** సౌండ్ ఆఫ్ మ్యూజిక్ ఫిలిం అంటే వివరంగా తెలిసింది**.**
మీ రైటప్ వల్ల ఆస్ట్రియా, జర్మనీ దేశాల గురించి తెలుస్తోంది**." ---** దీనికి నా సమాధానము ఇది **"**అభినందనలు **.**ధన్యోస్మి **.** అంత గొప్ప పని చేసానా **?** మీరు ఆస్ట్రియా దేశంలో ఉన్నారా **?**మొత్తము పన్నెండు భాగాలతో ఈ చెరిత్ర ముగిసింది **.** చివరిలో దీన్ని ఒక డిజిటల్ పీడీఎఫ్ బుక్ గా వేస్తాను **.** మీకు కావాలంటే మీ వాట్సాప్ నెంబర్ కామెంట్ చేయండి **.** నమస్కారాలు **.** హౌ అర్ యూ దేర్ నౌ **.** **"**

Surrendered military of germany



Writers Grand son UMA NIKIL NANDAN



Writer with his grand daughter APARNA GOUTHAMI in july-25